ప్రజాశక్తి

బుధవారం 28 ఆగస్టు 2024

8 పేజీలు

విశాఖపట్నం

అనకాపల్లి

వాల్తేరుకు ద్రోహం.. రైల్వే జోన్ పేర మోసం

కేంద్ర నాటకాలకు కూటమి ప్రభుత్వం వంతపాడుతోందా ?

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

నిన్న మొన్నటివరకూ విశాఖ రైల్వేజోన్‌కు సరైన భూమి లేదంటూ కాలయాపన చేసి, స్థలం సిద్ధంగా ఉన్నా బుకాయించిన కేంద్ర ప్రభుత్వం తాజాగా రాయగడ కొత్త డివిజన్ పనులకు శ్రీకారం చుట్టింది. రాయగడ డివిజన్ ఏర్పాటును విశాఖ, ఆంధ్రా ప్రాంత ప్రజలు ఏనాడూ వ్యతిరేకించలేదు. కానీ పదేళ్ల క్రితం ఇస్తానన్న రైల్వేజోన్‌ను విశాఖకు ఇవ్వకుండా తీవ్రతాత్సారం చేయడంపై భగ్గుమంటున్నారు. విశాఖపట్నం కేంద్రంగా రైల్వే జోన్ అనేది ఆంధ్రుల చిరకాల వాంఛ. వాల్తేరు డివిజన్‌తో కూడిన జోన్ డిమాండ్‌లో భాగంగానే ఇది ఉంది. కానీ రాయగడ డివిజన్‌ను కనీసం రాయగడ లేదా ఒడిశా ప్రజలు సైతం ఎప్పుడూ కోరలేదన్నది రైల్వే ఉద్యోగులు, సిబ్బంది మాట. కేంద్రంలోని బిజెపి పాలకులు మాత్రం లేని కోరికను రాయగడ వాసుల్లో రగిలించి అంతర్రాష్ట్ర కుమ్ములాటలు పెంచడం ద్వారా లబ్ధి పొందాలని చూస్తున్నారు.

వాస్తవానికి దేశంలోనే అత్యధిక రెవెన్యూ వాల్తేరుకు వస్తోంది. సుమారు రూ.9800 కోట్ల మేర వాల్తేరు రైల్వే టర్నోవర్ సాధించింది. దాన్ని మొత్తంగా కేంద్రంలోని కాషాయ ప్రభుత్వం గతంలో ఎత్తేసింది. తాజాగా రాయగడ డివిజన్ ఏర్పాట్లలో నిమగ్నమైంది. కొత్త డివిజన్‌ను రాయగడ కేంద్రంగా పెట్టే దిశగా తాజాగా పావులు కదుపుతోంది. ఈ మేరకు ఉద్యోగుల క్వార్టర్స్, ఇతర విభాగాల నిర్మాణానికి ఈ నెల 24న తూర్పు కోస్తా రైల్వే ఇంజినీరింగ్ విభాగం టెండర్లను పిలిచింది. 125 ఎకరాల్లో నిర్మించడానికి అవసరమైన స్థలాన్ని ఒడిశాలో బిజెపి ప్రభుత్వం సిద్ధం చేసింది. మరోపక్క విశాఖ కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే జోన్ (సౌత్ కోస్టల్ రైల్వే జోన్)పై మాత్రం కేంద్రం మీనమేషాలు లెక్కిస్తూనే, దొంగనాటకాలు ఆడుతోంది. ఉపాధి దక్కాలంటే డివిజన్ కూడిన రైల్వేజోన్ ఉండాలని సిపిఎం, వామపక్షాలు, ప్రజాసంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. అలాకాపోతే ఉపాధి, ఉద్యోగాల పరంగా ఉత్తరాంధ్ర తీవ్రంగా నష్టపోనుంది.

మొండెం మిగల్చడం తప్ప మరొకటి కాదు

వాల్తేరు డివిజన్‌లో 1050 కిలోమీటర్ల పట్టాలు పరిధి ఉంది. పైగా ఇక్కడ ఇఎల్ఎస్, డిఎల్ఎస్‌లు, పాసింజర్ కోచ్‌ల రిపేర్ సెంటర్లు, మెయింటినెన్స్ చేసే న్యూ కోచింగ్ కాంప్లెక్స్‌లు, వందలాది వ్యాగన్ల రిపేరు, గ్యారేజీలు, గూడ్స్, వ్యాగన్ల కోచ్‌ల ఫార్మేషన్, వ్యాగన్ షెడ్‌లు అనేకం ఉన్నాయి. మర్రిపాలెం, వడ్లపూడిలో ఇవన్నీ ఉన్నాయి. అతిపెద్ద మార్షలింగ్ యార్డు మర్రిపాలెంలో నెలవై ఉంది. వాల్తేరు రైల్వే డివిజన్ లేకుండా జోన్ ఇస్తాననడం చూస్తే ద్రోహం తలపెట్టడమే తప్ప మరొకటి కాదు. పైగా రాయగడ ప్రాంతంలో కేవలం 526 కిలోమీటర్ల పట్టాలు, సిగ్నల్, ట్రాక్షన్ వైర్లు తప్ప ఏమీ లేవు. వాల్తేరు మిగతా 2లో..

ఫార్మా ప్రమాదాలపై సమగ్ర విచారణ జరపండి

◆ పరిశ్రమల్లో భద్రతా చర్యలు చేపట్టండి ◆ కలెక్టర్‌కు సిపిఎం లేఖ

ప్రజాశక్తి - అనకాపల్లి

ఫార్మా కంపెనీల్లో వరుసగా జరుగుతున్న ప్రమాదాలపై సమగ్ర విచారణ జరపాలని, పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలపై కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి కె.లోకనాథం, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి.కోటేశ్వరరావు కోరారు. ఈ మేరకు వారు అనకాపల్లి జిల్లా కలెక్టర్‌కు లేఖ రాశారు. ఆ వివరాలను మంగళవారం మీడియాకు వెల్లడించారు. అచ్యుతాపురం సెజ్‌లోని ఎసెన్షియా ఫార్మా కంపెనీలో జరిగిన ప్రమాదం రాష్ట్ర చరిత్రలోనే అతిపెద్దదని తెలిపారు. ఆ ఘటనలో 17 మంది మరణించారని, 36 మంది క్షతగాత్రులయ్యారని తెలిపారు. ఈ ప్రమాదం జరిగిన 24 గంటలలోపే పరవాడ ఫార్మాసిటీలోని సినర్జిన్ ఫార్మా కంపెనీలో మరో ప్రమాదం చోటుచేసుకుందన్నారు. అయినప్పటికీ పొల్యూషన్ డిపార్టుమెంట్, ఫ్యాక్టరీ ఇన్‌స్పెక్టర్లు, ఫైర్ డిపార్డుమెంట్ల స్పందన కరువైందని తెలిపారు. ఉమ్మడి విశాఖలో ప్రమాదాలు నిత్యకృత్యంగా మారాయని తెలిపారు. జిల్లాలో పరవాడ, అచ్యుతాపురం, రాంబిల్లి, నక్కపల్లి మండలాల్లో ఫార్మా పరిశ్రమలు, స్పెషల్ ఎకనామిక్ జోన్స్‌లో ఇతర పరిశ్రమలు ఉన్నాయన్నారు. ప్రమాదకరమైన 138 ఫార్మా పరిశ్రమలు ఉండగా వాటిలో 40 వేల మంది కార్మికులు పనిచేస్తున్నారని తెలిపారు. సెజ్‌లలో మరో 20 వేల మంది కార్మికులు ఉన్నారన్నారు. పరిశ్రమల్లో ఫ్యాక్టరీస్ ఇన్‌స్పెక్టర్లు సేఫ్టీ ఆడిట్ రెగ్యులర్‌గా నిర్వహించకపోవడం వల్ల తరుచూ ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. కార్మికులు, ఉద్యోగులు మరణిస్తున్నారన్నారు. ఫ్యాక్టరీ ఇన్‌స్పెక్టర్ ప్రాథమిక విచారణలో ఎసెన్షియా కంపెనీ యాజమాన్యం నిర్లక్ష్యం వల్లే ఈ ప్రమాదం సంభవించిందని నిర్ధారణ చేసిన విషయాన్ని గుర్తుచేశారు. కంపెనీ యాజమాన్యంపై 106 (1), 125(బి), 125(ఎ) బిఎన్ఎస్ వంటి పోలీసు కేసులు పెట్టారని, యజమాన్యం స్టేషన్ బెయిల్ తీసుకొనే సెక్షన్లు పెట్టారని, ఇది సరైనదికాదని అన్నారు. బ్రాండిక్స్ లాంటి పరిశ్రమలో విషవాయువులు లీకైన ఘటనలో 500 మందికిపైగా అస్వస్థతకు గురయ్యారన్నారు. నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ జోక్యం చేసుకుని ఒక్కొక్క కుటుంబానికి లక్ష రూపాయల పరిహారం ఇవ్వాలని ఆదేశిస్తే యాజమాన్యం అప్పీలుకు వెళ్లి కార్మికులకు నష్టపరిహారం ఇవ్వకుండా ఎగ్గొట్టిందని తెలిపారు. కూటమి ప్రభుత్వం వచ్చిన 80 రోజుల్లో అనకాపల్లి జిల్లాలోనే 4 ప్రమాదాలు జరిగాయని తెలిపారు. కార్మికుల ప్రాణాలకు కనీసం విలువ లేకుండా పోయిందని పేర్కొన్నారు. జిఒ నెంబరు 62ను రద్దు చేయాలన్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కోసం తనిఖీలు లేకపోవడమే ప్రమాదాలకు మూల కారణమన్నారు. 60 వేల మంది కార్మికులు పనిచేస్తున్న అచ్యుతాపురం, పరవాడ ప్రాంతంలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి లేకపోవడం దారుణమన్నారు. ఇఎస్ఐ ఆసుపత్రి లేకపోవడం మిగతా 2లో..

'అభయ ఘోష' ప్రత్యేక సంచిక ఆవిష్కరణ

▶ వార్త 3లో..

పాత పద్ధతిలో జీతాలు చెల్లించాలి

▶ వార్త 8లో..

కలుషిత ఆహార ఘటనపై సమీక్ష

▶ వార్త 8లో..

అభివృద్ధి పనులపై దృష్టిపెట్టండి

రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ

మాట్లాడుతున్న మంత్రి నారాయణ

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : జివిఎంసి అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు ఉపయోగపడేలా ఉండాలని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి.నారాయణ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన విఎంఆర్‌డిఎ కార్యాలయంలో జివిఎంసి కమిషనర్ పి.సంపత్ కుమార్, విఎంఆర్‌డిఎ కమిషనర్ కెఎస్.విశ్వనాథన్, జివిఎంసి ఉన్నతాధికారులు, జోనల్ కమిషనర్లతో జివిఎంసిలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. పట్టణ ప్రణాళిక విభాగంలో బిల్డింగ్ అనుమతులు, రోడ్ల విస్తరణ పనులు, జివిఎంసి ఆస్తుల రక్షణ, వెండింగ్ జోన్స్, హాకర్స్ జోన్స్, ఆక్రమణలు, పార్కింగ్, ప్రకటనల ఫీజులు, లేఅవుట్ల అనుమతులు, మాస్టర్ ప్లాన్ రోడ్స్, అనధికార నిర్మాణాలు, జివిఎంసి సిటీ రోడ్లు తదితర అంశాలపై అధికారులతో చర్చించారు. జివిఎంసిలో పిపిపి పద్ధతిలో చేపడుతున్న ప్రాజెక్టులలో ఫ్లోటింగు సోలార్, ఫ్లై ఓవర్ బ్రిడ్జిలు, బస్సు షెల్టర్లు, ఫ్యూయల్ స్టేషన్స్, ల్యాండ్ మానిటైజేషన్, ముడసర్లలోవ అమ్యూజ్‌మెంట్ పార్కు, ఆటోమేషన్ ఆఫ్ వాటర్ సప్లై, 9 ప్రాంతాలలో స్కైవాల్స్, స్టేడియాలు, స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లు, ఎలక్ట్రికల్ వాహనాల మిగతా 2లో..

సాంకేతిక ఆటంకం

◆ సర్వర్ డౌన్‌తో నెమ్మదిగా ఈ - పంట నమోదు ◆ 15 వరకు గడువు

◆ కాలపరిమితిలోపు పూర్తిచేస్తాం : వ్యవసాయ శాఖాధికారులు

ప్రజాశక్తి - అనకాపల్లి ప్రతినిధి

జిల్లాలో ఈ పంట నమోదు అనుకున్నంత వేగంగా సాగడంలేదు. గడువుకు ముందే ఈ పని పూర్తి చేయాలని వ్యవసాయ శాఖాధికారులు ఎంత ప్రయత్నించినా సర్వర్ సమస్య నమోదుకు ఆటంకంగా మారింది. ఈ - పంట నమోదును ఈ నెల 3 నుంచి వ్యవసాయశాఖ సిబ్బంది ప్రారంభించారు. ఖరీఫ్ సాగుకు సంబంధించిన రైతుల పంటలకు ఈ ప్రక్రియను వచ్చే నెల 15లోగా పూర్తిచేయాల్సివుంది. అయితే, సర్వర్ సరిగా పనిచేయకపోవడంతో ఆశించిన స్థాయిలో నమోదు చేయలేకపోతున్నారు. ఇప్పటి వరకూ జిల్లాలోని 24 మండలాల్లో 57,161 మంది రైతులకు చెందిన 83,488 ఎకరాల పంటలకు ఈ - పంట నమోదు చేశారు. ఖరీఫ్‌లో 3.15 లక్షల ఎకరాల సాధారణ విస్తీర్ణంలో 3 లక్షల ఎకరాల్లో వ్యవసాయ, ఉద్యాన పంటలు సాగవుతాయని వ్యవసాయ శాఖాధికారులు అంచనా వేశారు. సాగైన పంటలో 83,488 ఎకరాల పంట వివరాలను ఈ పంట కింద నమోదు చేశారు.

ఈ - పంట ఆధారంగానే రైతుకు ప్రభుత్వం నుంచి పంట నష్టపరిహారం, బీమా, ఇతర వ్యవసాయాధారిత పథకాలు లభిస్తున్నాయి. నమోదుకాని రైతుకు ప్రభుత్వం నుంచి ఎటువంటి రాయితీలు, పరిహారం వర్తించని పరిస్థితివుంది. అందుకే రైతులు తమ పంటలను ఈ - క్రాప్ చేసుకోవడానికి ఆసక్తి చూపుతున్నారు. ఇప్పటికే పంట నమోదు అవసరంపై వ్యవసాయశాఖ సిబ్బంది అవగాహన కల్పించారు. అయితే సర్వర్ సాంకేతిక మిగతా 2లో..

కశింకోటలో ఈ - పంట నమోదు చేస్తున్న వ్యవసాయ సిబ్బంది

మొదటి పేజీ తరువాయి..

వాల్తేరుకు ద్రోహం.. రైల్వే జోన్ పేర మోసం

డివిజన్‌లోగల డిఎల్ఎస్, ఇఎల్ఎస్ కోచింగ్ కాంప్లెక్స్, క్యారేజీ అండ్ వేగన్ వర్క్‌షాప్‌లాంటివి అక్కడ అస్సల్లేవు. కేవలం 526 కిలోమీటర్ల పట్టాలు కలిగిన రాయగడను డివిజన్‌గా ప్రమోట్ చేసి ఎక్విప్‌మెంట్, 1050 కిలోమీటర్ల మేర పట్టాలున్న వాల్తేరును ఎండగట్టేయడం చూస్తే మొండెం కూడా మిగల్చకుండా కేంద్రం చేస్తోందన్నది అర్థమవుతోంది.

కూటమి నేతల వంత పాడతారా ?

ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని కూటమి నేతలు కేంద్రానికి వంతపాడేలాగే ఉన్నారు. జోన్ కోసం, డివిజన్ కోసం వీరు గళమెత్తడం లేదు. ప్రజలను మెప్పించడం కోసం పైపై మాటలు తప్పితే చిత్తశుద్ధితో ఈ నేతలెవరూ పోరాడడం లేదు. వాల్తేరు డివిజన్ ఏటా సాధించే సుమారు రూ.10 వేల కోట్ల ఆదాయంలో రూ.5 వేల కోట్లు కొత్తవలస-కిరండోల్ (కెకె) లైన్ ద్వారానే వస్తోంది. వాల్తేరు డివిజన్‌ను ఎత్తేయడం ద్వారా ఇది రాయగడ డివిజన్‌లోకి వెళ్లిపోయింది. ఆదాయం కూడా పోయే ప్రమాదముంది.

ఫార్మా ప్రమాదాలపై సమగ్ర విచారణ జరపండి

శోచనీయమని తెలిపారు. అచ్యుతాపురం కేంద్రంగా వంద పడకల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, బర్న్ వార్డు ఏర్పాటు చేయాలన్నారు. అత్యవసర పరిస్థితులకు ఎన్‌డిఆర్‌ఎఫ్ కేంద్రాన్ని, అగ్నిమాపక వాహనాలను అదనంగా ఏర్పాటు చేయాలన్నారు. గతంలో జరిగిన ప్రమాదాలపై వివిధ కమిటీలు ఇచ్చిన నివేదికలను బట్టబయలు చేసి లోపాలపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. పారిశ్రామిక ప్రమాదాల నివారణకు నిపుణులతో ఉన్నత స్థాయి కమిటీ వేయాలని, ఈ కమిటీలో నిపుణులతో పాటు కార్మిక సంఘాల నాయకులకు కూడా స్థానం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. పరిశ్రమల్లో జరిగే ప్రమాదాలకు యాజమాన్యాలను బాధ్యులుగా చేసి క్రిమినల్ కేసులు పెట్టాలన్నారు. రాష్ట్రంలో ఇతర ప్రాంతాల నుండి వచ్చే వలస కార్మికులందరినీ రిజిస్టర్ చేసి వారి వివరాలను తహశీల్దార్లు సంక్షిప్తం చేయాలన్నారు. ప్రమాదకరమైన పరిస్థితులున్న అన్ని పరిశ్రమల్లో పర్మినెంట్ కార్మికులను మాత్రమే నియమించేలా చర్యలు చేపట్టాలన్నారు. మృతుల కుటుంబాల్లో వారికి ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వాలని, పిల్లలకు ఉచితంగా విద్య అందించాలని డిమాండ్ చేశారు. అన్ని పరిశ్రమల డిజైన్లను పరిశీలించి లోపాలను సరిచేయాలని కోరారు.

అభివృద్ధి పనులపై దృష్టిపెట్టండి

ఛార్జింగ్ స్టేషన్లు తదితర ప్రతిపాదిత ప్రాజెక్టు వివరాలను జివిఎంసి కమిషనర్ నుండి అడిగి తెలుసుకున్నారు. సెంటర్ మీడియన్‌లో ఉన్న అడ్వర్టైజ్మెంట్ బోర్డులను తొలగించాలని, గ్రీనరీని ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని అధికారులను ఆదేశించారు. బిల్డింగ్ ప్లాన్ల విషయంలో జోన్లవారీగా అనుమతి మంజూరు ఎందుకు జాప్యమవుతోందని ప్రశ్నించారు. వాటిని వెంటనే పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం విశాఖ పార్లమెంటు సభ్యులు ఎం.శ్రీభరత్, శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణబాబు, వంశీకృష్ణ శ్రీనివాస్, పంచకర్ల రమేష్ బాబు, గణబాబు, బండారు సత్యనారాయణ, శాసనమండలి సభ్యులు దువ్వారపు రామారావు, వేపాడ చిరంజీవిరావు, టిడిపి ఫ్లోర్ లీడర్ పీలా శ్రీనివాసరావు, జివిఎంసి ఉన్నత అధికారులతో సమీక్ష నిర్వహించారు. గత ప్రభుత్వం స్వచ్ఛభారత్ నిధులు వినియోగంలో మ్యాచింగ్ గ్రాంట్ విడుదల చేయకపోవడంలో పూర్తిగా విఫలమైందని, కేంద్ర ప్రభుత్వ నిధులు రూ.2790 కోట్లు రాష్ట్రానికి విడుదల కాలేదని అన్నారు. కార్యక్రమంలో జివిఎంసి అదనపు కమిషనర్లు ఎస్ఎస్.వర్మ, డి.వి.రమణమూర్తి, ప్రధాన ఇంజినీరు వినయ్ కుమార్, పట్టణ ప్రణాళిక అధికారి సురేష్ కుమార్, డిసిఆర్ శ్రీనివాసరావు, ఫణిరామ్ పాల్గొన్నారు.

సాంకేతిక ఆటంకం

సమస్యతో ప్రక్రియ కాస్త నెమ్మదిగా జరుగుతోంది. కొన్నిచోట్ల బ్యాంకు, ఆధార్ కార్డుతో అనుసంధానమైన ఫోన్ నెంబర్ పనిచేయకపోవడంతో నమోదుకు ఇబ్బందిగా మారుతోంది. ఈ పంట నమోదు చేసుకున్న రైతులు ఇకెవైసి చేసుకోవాల్సివుంది. పంట నమోదుతో పాటు ఇకెవైసి చేసుకున్న రైతుల వివరాలను పిపిసి పోర్టల్‌లో ప్రదర్శిస్తారు. అయితే, అనేక చోట్ల ఇంటర్నెట్ సరిగా పనిచేయకపోవడంతో ఇకెవైసి చేసుకోవడానికి వెళ్లిన రైతులు గంటల తరబడి వేచివుంటున్నారు.

ఈ - పంట నమోదు కీలకం

ప్రభుత్వ పథకాలు, రాయితీలు పొందడానికి తప్పనిసరిగా ఈ - పంట నమోదు చేసుకోవాలని జిల్లా వ్యవసాయ శాఖాధికారి బి.మోహనరావు తెలిపారు. గడువులోపు శత శాతం ఈ - పంటల నమోదు పూర్తి చేయాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నామన్నారు. రీ సర్వే జరిగిన, జరగని గ్రామాల్లో ఈ - పంట నమోదు చేస్తున్నట్లు తెలిపారు.

సైలెంట్ డీహైడ్రేషన్‌పై అవగాహన

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : గణనీయంగా పెరుగుతున్న సైలెంట్ డీహైడ్రేషన్ సమస్యను ఎదుర్కోవడానికి ద్రవాహారం, ఎలక్ట్రోలైట్ తీసుకోవడం ఎంత ముఖ్యమో తెలియజేస్తూ ప్రముఖ వైద్య నిపుణులు, ఎస్‌కె క్లినిక్స్ ఇంటర్నల్ మెడిసిన్ ఫిజీషియన్ డాక్టర్ లోకనాథ్ త్రిపాఠి, హ్యాపీ క్లినిక్‌లోని ఇంటర్నల్ మెడిసిన్ ఫిజీషియన్ డాక్టర్ ఎంవిఇ.రామానాయుడు సంయుక్తంగా బీచ్ రోడ్డులోని అంబికా సి గ్రీన్ హోటల్‌లో అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ లోకనాథ్ త్రిపాఠి మాట్లాడుతూ ప్రపంచ ఆరోగ్య సంస్థ ఒఆర్ఎస్‌తో ఎలక్ట్రోలైట్లను భర్తీ చేయగలిగినప్పటికీ డయేరియా పరిస్థితులలో డీహైడ్రేషన్ సమస్యను పరిష్కరించడానికి ఇది దోహదపడదని తెలిపిందన్నారు. అతిసారం లేని పరిస్థితులలో శక్తితో కూడిన ఎలక్ట్రోలైట్ పానీయాలు రికవరీలో కీలకపాత్ర పోషిస్తాయని తెలిపారు. విశాఖ వాతావరణంలోని మార్పుల కారణంగా సైలెంట్ డీహైడ్రేషన్ సమస్యను ఎదుర్కొంటోందన్నారు. డాక్టర్ రామానాయుడు మాట్లాడుతూ సైలెంట్ డీహైడ్రేషన్‌కు వైద్య చికిత్స అవసరమన్నారు. అవగాహన, నివారణ చర్యలతో దీనిని అధిగమించవచ్చునని తెలిపారు.

సదస్సులో పాల్గొన్న లోకనాథ్ త్రిపాఠి, రామానాయుడు

శుభాకాంక్షలు తెలుపుతున్న ఎయు కాంట్రాక్టు టీచర్స్ అసోసియేషన్ నాయకులు

ధనుంజయరావుకు శుభాకాంక్షలు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : ప్రతిష్టాత్మక ఆంధ్ర యూనివర్సిటీకి నూతన రిజిస్ట్రార్‌గా నియమితులైన ఆచార్య ఇఎన్.ధనుంజయరావుకు ఆంధ్ర యూనివర్సిటీ కాంట్రాక్ట్ టీచర్స్ అసోసియేషన్ నాయకులు మంగళవారం శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ కోడి అర్జునుడు, ప్రధాన కార్యదర్శి డాక్టర్ అలీ, ట్రెజరర్ డాక్టర్ హరీష్, డాక్టర్ బి.సుబ్బయ్య, డాక్టర్ సాల్మన్, డాక్టర్ రాము, డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ నరసింహమూర్తి పాల్గొన్నారు.

కనకమహాలక్ష్మి అమ్మవారిని దర్శించుకున్న హీరో శ్రీకాంత్

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : ప్రముఖ సినీ నటుడు శ్రీకాంత్ మంగళవారం సాయంత్రం పాత నగరంలో ప్రసిద్ధి చెందిన శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అసిస్టెంట్ కార్యనిర్వాహణ అధికారి రాంబాబు, ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ అతనికి స్వాగతం పలికారు.

3 మిలియన్ల ఇళ్లకు వైఫై సేవలు

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

ఎపిలో వైఫై సేవలను విస్తరించడం ద్వారా తెలుగులో అన్ని ఛానళ్లను అందిస్తూ అదనంగా 3 మిలియన్ల ఇళ్లకు ఎయిర్‌టెల్ కనెక్షన్లను తాజాగా విస్తరించిందని భారతి ఎయిర్‌టెల్ సిఇఒ శివ్ భార్గవ్ విశాఖలో మంగళవారం జరిగిన ప్రత్యేక సమావేశంలో వెల్లడించారు. ఎయిర్‌టెల్ థ్యాంక్స్ యాప్ ఉపయోగించి ఆర్డర్‌ను 8130181301కు తెలపడం ద్వారా వైఫై బుకింగ్ చేసుకోవచ్చన్నారు. ఎపిలోని ప్రతి మూలకు ఎయిర్‌టెల్ చేరిందని, 350కి పైగా టెలివిజన్ ఛానల్స్, 22కిపైగా ఒటిటిలతో హై స్పీడ్ వైర్లెస్ వైఫై సేవలకు నెలకు రూ.699 చెల్లించాల్సి ఉంటుందని అన్నారు.

IN THE HON'BLE COURT OF THE II ADDL. DISTRICT JUDGE AT : VISAKHAPATNAM I.A.742/2023 in O.S.200/2007

Between:
Nekkanti Satyanarayana Murthy (died) & another ...Petitioners/Plaintiffs
And
Nimmakayala Ratnamba (died) & others ...Respondents/Defendants

NOTICE TO THE 8th to 12th RESPONDENTS IN I.A.742 / 2023 IN O.S.200 / 2007 FILED U/sec. 5 OF LIMITATION ACT.

To,
R-8 : Karasi Jagannadha Rao, S/o. Late Panchamukeswara Rao, R/at D.No.48-8-16, Srinagar, Visakhapatnam-16.
R-9 : Karasi Kuldeep Kumar, S/o. Late Panchamukeswara Rao, Rest-do-
R-10 : Smt. Rokkam Padma Priya, W/o. Ashwin Prasad, Rest-do-
R-11 : Smt. Kasari Jaya Priya, W/o. Late Gopi, Rest-do-
R-12 : Sri Karasi Panchamukesh, S/o. Jagannadha Rao, Rest-do-

Please take notice that the above I.A. was filed by the petitioners/plaintiffs against you and the same is stands posted to **03-09-2024** for your appearance. Therefore, you are hereby summoned to appear in the above Court either in person or through an Advocate on **03-09-2024 at 10:30 A.M.**, in default of your appearance on that day, the matter will be determined in your absence.

(By Order of the Hon'ble Court)
G. RAMA CHANDRA RAJU, Advocate
Flat No.1, Garuda Enclave, Dandu Bazar, Visakhapatnam-02.

మహారాజశ్రీ యలమంచిలి సివిల్ జడ్జి సీనియర్ డివిజన్ వారి కోర్టులో

I.A.No.310/2021 O.S.No.10/2016

పిటీషన్:
పిల్లా నరసయ్యమ్మ, భర్త లేటు రమణ, వయసు 45 సం॥లు, గృహిణి, సి.పి.పేట కాకివానివీధి, యలమంచిలి మున్సిపాలిటీ, అనకాపల్లి జిల్లా . . . పిటిషనరు

మరియు:
1. బమ్మిడి ప్రకాశరావు (డైడ్)
2. బమ్మిడి రామక్రిష్ణ అనే మురళి
3. బమ్మిడి అప్పలనరసమ్మ
4. కిల్లాడి అమ్మాజి
5. ఓగిబోయిన ఉమ
6. కొల్లి అద్రుష్టం
7. పక్కుర్తి ఆనంద్, తండ్రి అప్పలనాయుడు కొత్తలి గ్రామం, యలమంచిలి మండలం, అనకాపల్లి జిల్లా.
8. పక్కుర్తి శివ, తండ్రి ఆనంద్, కొత్తలి గ్రామం, యలమంచిలి మండలం మండలం, అనకాపల్లి జిల్లా.
9. పల్లా రమ్య, భర్త శివ, పాతపోస్టాఫీసు వీధి, క్రిష్ణలంక, విజయవాడ, యన్.టి.ఆర్. జిల్లా . . . రెస్పాండెంట్లు

జనరల్ నోటీసు

పై నెంబరు దావాలో పిటిషనరు రెస్పాండెంట్లు పై ఆర్డర్ 22 రూల్ 4 సి.పి.సి. క్రింద యల్.ఆర్.పిటిషను వేసుకునియున్నారు. కావున ఈ నోటీసు పూర్వకంగా తెలియజేయునది ఏమనగా సదరు పై 7 నుంచి 9వ రెస్పాండెంట్లు వారు వాయిదా **తేదీ 19-09-2024న ఉదయం 10-30 గం.లకు** కోర్టు వారి ముందు స్వయంగా గానీ లేదా మీ వకీలు ద్వారా గానీ హాజరుకావలెనని, మీ అభ్యంతరములేమైనా తెలుపవలెను లేనియెడల పై పిటిషను మీకు పరోక్షముగా నిర్ణయించబడును.

యస్.వి.వి.ప్రసాదు
అడ్వకేటు, కోర్టు కాంప్లెక్స్, యలమంచిలి, విశాఖ జిల్లా.
యలమంచిలి
తే:27-8-24 సెల్: 7893802452

IN THE HON'BLE COURT OF THE II ADDL. DISTRICT JUDGE AT : VISAKHAPATNAM I.A.744/2023 in O.S.200/2007

Between:
Nekkanti Satyanarayana Murthy (died) & another ...Petitioners/Plaintiffs
And
Nimmakayala Ratnamba (died) & others ...Respondents/Defendants

NOTICE TO THE 8th to 12th RESPONDENTS IN I.A.744 / 2023 IN O.S.200 / 2007 FILED UNDER ORDER 22 RULE 4 OF CPC

To,
R-8 : Karasi Jagannadha Rao, S/o. Late Panchamukeswara Rao, R/at D.No.48-8-16, Srinagar, Visakhapatnam-16.
R-9 : Karasi Kuldeep Kumar, S/o. Late Panchamukeswara Rao, Rest-do-
R-10 : Smt. Rokkam Padma Priya, W/o. Ashwin Prasad, Rest-do-
R-11 : Smt. Kasari Jaya Priya, W/o. Late Gopi, Rest-do-
R-12 : Sri Karasi Panchamukesh, S/o. Jagannadha Rao, Rest-do-.

Please take notice that the above I.A. was filed by the petitioners/plaintiffs against you and the same is stands posted to **03-09-2024** for your appearance. Therefore, you are hereby summoned to appear in the above Court either in person or through an Advocate on **03-09-2024 at 10:30 A.M.**, in default of your appearance on that day, the matter will be determined in your absence.

(By Order of the Hon'ble Court)
G. RAMA CHANDRA RAJU, Advocate
Flat No.1, Garuda Enclave, Dandu Bazar, Visakhapatnam-02.

IN THE HON'BLE COURT OF THE II ADDL. DISTRICT JUDGE AT : VISAKHAPATNAM I.A.743/2023 in O.S.200/2007

Between:
Nekkanti Satyanarayana Murthy (died) & another ...Petitioners/Plaintiffs
And
Nimmakayala Ratnamba (died) & others ...Respondents/Defendants

NOTICE TO THE 8th to 12th RESPONDENTS IN I.A.743 / 2023 IN O.S.200 / 2007 FILED UNDER ORDER 22 RULE 9 OF CPC

To,
R-8 : Karasi Jagannadha Rao, S/o. Late Panchamukeswara Rao, R/at D.No.48-8-16, Srinagar, Visakhapatnam-16.
R-9 : Karasi Kuldeep Kumar, S/o. Late Panchamukeswara Rao, Rest-do-
R-10 : Smt. Rokkam Padma Priya, W/o. Ashwin Prasad, Rest-do-
R-11 : Smt. Kasari Jaya Priya, W/o. Late Gopi, Rest-do-
R-12 : Sri Karasi Panchamukesh, S/o. Jagannadha Rao, Rest-do-.

Please take notice that the above I.A. was filed by the petitioners/plaintiffs against you and the same is stands posted to **03-09-2024** for your appearance. Therefore, you are hereby summoned to appear in the above Court either in person or through an Advocate on **03-09-2024 at 10:30 A.M.**, in default of your appearance on that day, the matter will be determined in your absence.

(By Order of the Hon'ble Court)
G. RAMA CHANDRA RAJU, Advocate
Flat No.1, Garuda Enclave, Dandu Bazar, Visakhapatnam-02.

NAME CHANGE

Kakkala sandhyana w/o Kakkala Govinda raju, aged 37 years, permanent resident of door no: 2-61, Uppalapadu village in Gandepalle mandalam, of kakinada district (previous est godavari district) so hereby solemnly affirm and state on oath as follows:-

1. I am permanent resident of above address, our maiden i s name Polavarapu and my name is Sandhyana. Hence prior to my marriage I was called as **POLAVARAPU SANDHYANA.** In the SSC certificate issued in my favour by State Board of Secondary Education. My name is mentioned by **POLAVARAPU SANDHYANA.**
2. After my marriage with Kakkala Govinda raju as per the prevailing customs, I Changed my Surname as **KAKKALA.** Thereafter Government of India issued aadhar identity card bearing no.7432 5407 1836 in my favour in which my name is mentioned as **KAKKALA SANDHYANA.**
3. Both the names **KAKKALA SANDHYANA** as well as **POLAVARAPU SANDHYANA** belongs to one and the same person i.e., me only.
4. If any of the information is found to be false i will be liable for protection.

IN THE HONOURABLE COURT OF THE III ADDITIONAL CHIEF JUDICIAL MAGISTRATE AT GAJUWAKA C.C. 332/2019

Between:
Gollapalli Subrahmany eswara Rao **...Complainant**
And :
Kaligotla Suryanarayana Murthy & 5 others **...Accused**

NOTICE

To
Accused-6
Kaligotla Srinivas Rao
S/o late Prabhakara Rao
Flat No 203, Gandhi Bhavan
Opposite Shadikhana Akkayyapalem
Visakhapatnam-530 016

Please take notice that the above C.C. No 332/2019, which is filed by the complainant against you and others under Sections 202 of Cr.P.C. for the offence punishable under Sections 406, 420 r/w Section 120 (B) of IPC stands posted to **23-09-2024** for your notice. If you have any objection you may attend either personally or through an advocate before the above said Court at **10.30 A.M., on 23-09-2024,** failing which the matter will be decided exparte in your absence.

(By order of the court)
T.Pullaiah Naidu, K.Padmavathi, T.Hari Priya, Advocates
D.No. 14-6-17, Opp; Masjid, B.C Road Gajuwaka Visakhapatnam-26
Visakhapatnam
Dt.26-08-2024 **Cell: 98668 82844**

'అభయ ఘోష' ప్రత్యేక సంచిక ఆవిష్కరణ

'అభయ ఘోష' ప్రత్యేక సంచికను ఆవిష్కరిస్తున్న రెడ్‌క్రాస్ సిబ్బంది

ప్రజాశక్తి- విశాఖపట్నం : నిర్భయ నుంచి అభయ వరకు మహిళలపై జరిగిన హత్యాచారాలపై ప్రజాశక్తి ముద్రించిన 'అభయ ఘోష' ప్రత్యేక సంచికను విశాఖలో మంగళవారం పలుచోట్ల ఆవిష్కరించారు.

విశాఖపట్నం రెడ్‌క్రాస్ సొసైటీ బ్లడ్ బ్యాంక్‌లో ప్రజాశక్తి ప్రత్యేక సంచికను రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ శివనాగేందర్ రెడ్డి, సెక్రటరీ రవి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్య పరిరక్షణకు వైద్యులు, సిబ్బంది ఎంతో శ్రమిస్తుంటారని, గిరిజన ప్రాంతాల్లో సేవలు మరింత కష్టంగా ఉంటాయని తెలిపారు. ఈ పరిస్థితుల్లో వైద్య బృందాలకు విధి నిర్వహణ సమయంలో పోలీసుల రక్షణ ఎంతో అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎం.లక్ష్మి, మేనేజర్ కాంతమ్మ, నర్సింగ్ ఆఫీసర్ ఎం.కుమారి, ఎన్.స్వాతి ప్రియాంక, రెడ్ క్రాస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విశాఖపట్నం జిల్లా కోర్టులో మహిళా న్యాయవాదులు ప్రత్యేక సంచికను ఆవిష్కరించారు.

'అభయ ఘోష' ప్రత్యేక సంచికను ఆవిష్కరిస్తున్న మహిళా న్యాయవాదులు

విశాఖపట్నం ఉమెన్స్ అడ్వకేట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పి.అనురాధ, వైస్ ప్రెసిడెంట్‌లు లక్ష్మీదుర్గ నాగశ్రీ, పద్మ రాణి, సెక్రటరీ హేమమాలిని, జాయింట్ సెక్రెటరీలు పద్మ భాయ్, సత్యవేణి, ట్రెజరర్ రమాదేవి, లీగల్ అడ్వైజర్ మెంబర్ ఎన్.రాధారాణి, ఎగ్జిక్యూటివ్స్ మెంబర్స్ నీలావతి, సుకన్య, హేమలత, కనకదుర్గ, కళావతి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అభయ ఘోష ప్రత్యేక సంచికను ముద్రించిన ప్రజాశక్తి దినపత్రికకు కృతజ్ఞతలు తెలిపారు. మహిళా వైద్యులు, సిబ్బందిపై దాడులకు పాల్పడడం దారుణమన్నారు. విధి నిర్వహణలో ఉన్న వైద్య సిబ్బందిని భయభ్రాంతులకు గురి చేసే చర్యలను ప్రతి ఒక్కరూ ఖండించాల్సిందేనని, వైద్య సిబ్బందికి రక్షణ కల్పించే చట్టాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయాలని కోరారు.

నేరాలు ఘోరాలు

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

ప్రజాశక్తి -ఆనందపురం : ఆనందపురం మండలం కుసులవాడ పంచాయతీ పరిధి కుసులవాడ గొల్లలపాలెం వద్ద మంగళవారం గుర్తు తెలియని మృతదేహం లభించింది. మంగళవారం ఉదయం పశువులు కాస్తున్న ఒక మహిళకు చెట్టు పొదల్లో మృతదేహం కనిపించింది. ఆమె వెంటనే స్థానిక సచివాలయ మహిళా పోలీస్‌కు సమాచారం అందించారు. మహిళా పోలీస్ ఆనందపురం పోలీసులకు సమాచారం అందించారు. ఆనందపురం ఎస్ఐ గంట్యాడ సంతోష్, రైటర్ గాంధీ, సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. మృతదేహం మొత్తం కుళ్లిపోయి ఎముకలు మాత్రమే కనిపించడంతో ఆనవాళ్లు కనిపెట్టడం కష్టంగా ఉంది. మృతిచెంది సుమారు నెలరోజులు దాటి ఉండవచ్చని పోలీసులు భావిస్తున్నారు. క్లూస్ టీం సిఐ త్రివేణి, సిబ్బంది సంఘటన స్థలంలో వివరాలు సేకరించారు. కేసును ఆనందపురం సిఐ తిరుపతిరావు ఆధ్వర్యాన ఎస్ఐ గంట్యాడ సంతోష్ దర్యాప్తు చేస్తున్నారు.

భూ బాధితులకు న్యాయం చేయాలి : సిపిఐ

ప్రజాశక్తి -యంత్రాంగం

గాజువాక : రాష్ట్రంలో భూ బకాసురులు ఆక్రమించిన భూములపై సమగ్ర విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించి, భూ బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కసిరెడ్డి సత్యనారాయణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెద గంట్యాడలోని పోతిన సన్యాసిరావు భవన్‌లో సిపిఐ ఆధ్వర్యాన మంగళవారం పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కసిరెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ ఈ నెల 28న విజయవాడలో సిపిఐ ఆధ్వర్యాన భూ బాధితుల రాష్ట్ర సదస్సు జరుగుతుందని తెలిపారు. ఈ సదస్సులో భూ బాధితులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు యెల్లేటి శ్రీనివాసరావు, జి.ఆనంద్, పల్లేటి పోలయ్య, కె.అచ్యుతరావు, పి.దుర్గారావు, కె.పోతన్న, అప్పారి విష్ణుమూర్తి పాల్గొన్నారు.

మధురవాడ : విజయవాడలో జరుగు భూ బాధితుల సదస్సును విజయవంతం చేయాలని సిపిఐ మధురవాడ ఏరియా కార్యదర్శి వి.సత్యనారాయణ పిలుపునిచ్చారు. కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను మంగళవారం సిపిఐ మధురవాడ ఏరియా కార్యాలయంలో ఆవిష్కరించారు. భూకబ్జాదారుల కోరల్లో చిక్కుకున్న ప్రభుత్వ భూముల లావాదేవీలు రద్దు చేయాలని, పేదలు నివాసాలు ఏర్పాటు చేసుకొని స్థలాలకు పట్టాలివ్వాలని డిమాండ్ చేస్తూ విజయవాడలో సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు పెంటపల్లి కాంతమ్మ, ప్రసాద్, రాము, సోమినాయుడు, సాయి తదితరులు పాల్గొన్నారు.

ప్రవల్లిక

దీపిక

ఆన్‌లైన్ తరగతుల్లో విద్యార్థినుల ప్రతిభ

ప్రజాశక్తి -భీమునిపట్నం : వివిధ ఆన్‌లైన్ తరగతుల్లో తమ పాఠశాల విద్యార్థినులు ప్రతిభ కనబరిచనట్లు స్థానిక కెజిబివి ప్రిన్సిపల్ గంగాకుమారి మంగళవారం తెలిపారు. ఇన్ఫోసిస్ ఆన్‌లైన్ లెర్నింగ్ ప్లాట్ ఫామ్ అయిన ఇన్ఫోసిస్ స్ప్రింగ్ బోర్డ్‌లో ఉన్న టైమ్ మేనేజ్‌మెంట్‌కు సంబంధించి టైమ్ మేనేజ్‌మెంట్, ఎలక్ట్రానిక్స్, హార్డ్‌వేర్, సాఫ్ట్ వేర్, డ్రోన్, రోబోటిక్ కోర్సులు, ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్, సాఫ్ట్‌వేర్ ఇంజినీరింగ్ డేటా బేసిస్ తదితర కోర్సుల్లో 9వ తరగతికి చెందిన సిహెచ్.దీపిక, 10వ తరగతికి చెందిన బి.ప్రవల్లిక వంద సర్టిఫికెట్లు అందుకున్నట్లు ఆమె తెలిపారు. ఎస్‌క్యూఎల్, సబ్జెక్ట్ ఓరియెంటెడ్ కోర్సులు, ఇరిగేషన్, ఎల్ఇడి ఇతరత్రా ఆన్‌లైన్ కోర్సుల్లో తమ పాఠశాల విద్యార్థినులు ప్రతిభ కనబరిచారని తెలిపారు. వీరిద్దరిని సమగ్ర శిక్ష ఎపిసి శ్రీనివాసరావు, జిసిడిఒ కలిషా బేగం, ప్రిన్సిపల్ గంగా కుమారి, సిబ్బంది అభినందించారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి -ఆనందపురం : పరదేశిపాలెం 33/11 కెవి సబ్‌స్టేషన్ 11 కెవి బోయపాలెం, 11 కెవి కెకె.పాలెం లైన్ పనుల నిమిత్తం బుధవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు బోయపాలెం, గంభీరం, కొత్త కల్లివానిపాలెం తదితర ప్రాంతాలకు విద్యుత్ సరఫరా ఉండదని ఎఇ సురేష్ కుమార్ తెలిపారు. విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

సెమ్ పరిజ్ఞానంపై గీతంలో వర్క్‌షాప్

అతిథిని సన్మానిస్తున్న గీతం ప్రతినిధులు

ప్రజాశక్తి -మధురవాడ : పదార్థ విజ్ఞాన శాస్త్రాలతో పాటు నానో సైన్స్ వంటి రంగాలపై పరిశోధనలు జరపడానికి ఉపయోగపడే స్కానింగ్ ఎలక్ట్రాన్ మైక్రోస్కోపి (సెమ్), ఎక్స్‌రే డిఫ్రాక్షన్ సాంకేతిక పరిజ్ఞానంపై విశ్వవిద్యాలయం సైన్స్, ఇంజినీరింగ్ పరిశోధకులకు గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో మంగళవారం ప్రత్యేక వర్క్‌షాప్‌ను నిర్వహించారు. దేశంలోని ప్రఖ్యాత అణు పరిశోధన కేంద్రాల నుంచి శాస్త్రవేత్తలు అధ్యాపకులకు సెమ్ పరిజ్ఞానంపై అవగాహన కలిగించారు. కల్పకం అణు పరిపరిశోధన కేంద్రం ఇందిరాగాంధీ సెంటర్ ఫర్ అటామిక్ రీసెర్చి శాస్త్రవేత్త ప్రొఫెసర్ జి.అరుబ్‌దాస్, విశాఖలోని బాబా అణుశక్తి పరిశోధన కేంద్రం శాస్త్రవేత్త ప్రొఫెసర్ పిఎస్ఆర్ కృష్ణ, ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ శాస్త్రవేత్త ప్రొఫెసర్ బి.శ్రీధర్, ఐఐటి మద్రాస్ ప్రొఫెసర్ విఎస్.శర్మ, రాజారామన్న సెంటర్ ఫర్ ఎడ్వాన్స్‌డ్ టెక్నాలజీ (ఇండోర్) శాస్త్రవేత్తలు డాక్టర్ ఎమ్‌హెచ్.మోడి, బి.అశోక్‌కుమార్ హాజరయ్యారు. ఆధునిక మెటీరియల్ సైన్స్‌తో పాటు నానోట్యూబ్‌లు, నానో ఫైబర్‌లపై పరిశోధనలకు సెమ్ పరిజ్ఞానం ఉపయోగపడుతోందని వారు వివరించారు. గీతం మూర్తి ప్రయోగశాలల పర్యవేక్షకులు, విశిష్ట ప్రొఫెసర్ బివిఆర్.టాటా సంధానకర్తగా వ్యవహరించిన కార్యక్రమంలో గీతం ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ డైరక్టర్ ప్రొఫెసర్ జివిఆర్.శర్మ మాట్లాడుతూ, సెమ్ పరిజ్ఞానంతో వైద్య, జీవ శాస్త్ర రంగంలో, ఫోరెన్సిక్ సైన్స్, జియాలజీ పరిశోధనలను చేపట్టవచ్చని తెలిపారు. దేశంలోని అతి తక్కువ విద్యాసంస్థలలో మాత్రమే అందుబాటులో ఉండే ఈ సాంకేతిక పరిజ్ఞానం గీతం మూర్తి ప్రయోగశాలలో సమకూర్చామని, అధ్యాపకులు వీటిని ఉపయోగించుకొని దేశం గర్వించ తగ్గ పరిశోధనలు చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో గీతం సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కె.వేదవతి, వర్క్‌షప్ కో-ఆర్డినేటర్‌లు డాక్టర్ కె.లక్ష్మణ్‌నాయుడు, డాక్టర్ బి.సత్తిబాబు, డాక్టర్ హరిహరిపాండే పాల్గొన్నారు.

ట్రాన్స్‌జెండర్లపై చిన్నచూపు తగదు

ప్రజాశక్తి -భీమునిపట్నం : ట్రాన్స్ జెండర్లపై చిన్న చూపు తగదని స్థానిక ఎస్‌విఎల్‌ఎన్ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్ విష్ణుమూర్తి అన్నారు. డిపార్ట్‌మెంట్ ఆఫ్ హ్యూమన్ రైట్స్ సహకారంతో ఎన్ఎస్ఎస్ మూడు విభాగాల ఆధ్వర్యాన మంగళవారం కళాశాలలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్య, ఉద్యోగాల్లో ట్రాన్స్‌జెండర్లకు కూడా సమాన అవకాశాలు ఉన్నట్లు పేర్కొన్నారు. సమాజంలో వీరిని వేరుగా చూడరాదన్నారు. ఎన్ఎస్ఎస్ మూడు విభాగాల ప్రోగ్రాం అధికారులు డాక్టర్ డి.ప్రవీణ, డాక్టర్ ఎస్.అప్పలనాయుడు, ఎస్.శ్రీను, అకడమిక్ కో-ఆర్డినేటర్ డాక్టర్ బి.సహదేవుడు, ఉమెన్ ఎంపవర్‌మెంట్ కో-ఆర్డినేటర్ డి.మాధురి, వై.శ్రీనివాస్, పలువురు అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

అవగాహన సదస్సులో మాట్లాడుతున్న ప్రిన్సిపల్ డాక్టర్ విష్ణుమూర్తి

మధురవాడ డిపోలో నూతన సర్వీసులను ప్రారంభిస్తున్న గంటా శ్రీనివాసరావు తదితరులు

ఆర్‌టిసి సర్వీసులు ప్రారంభం

ప్రజాశక్తి -మధురవాడ : మధురవాడ ఆర్‌టిసి డిపోలో నూతనంగా నాలుగు సర్వీసులను స్థానిక ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రయాణికులను గమ్యస్థానం చేర్చడంలో ఆర్‌టిసి ముందుంటుందన్నారు. మధురవాడ ఆర్‌టిసి డిపో 2014-19లో టిడిపి హయంలో ప్రారంభించినట్లు తెలిపారు. మరలా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 5 రూట్లకు బస్సులను వేశామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్‌టిసి అధికారులు ఎ.అప్పలరాజు, బి.అప్పలనాయుడు, ఏడో వార్డు కార్పొరేటర్ పి.మంగమ్మ, స్థానిక నాయకులు పిల్లా వెంకట్రావు, మొల్లి లక్ష్మణరావు, వాండ్రశి అప్పలరాజు, పిల్లా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

జివిఎంసి, రైల్వే అధికారులకు సూచనలిస్తున్న ఎమ్మెల్యే గణబాబు

పలు ప్రాంతాల్లో ఎమ్మెల్యే గణబాబు పర్యటన

ప్రజాశక్తి -గోపాలపట్నం : జివిఎంసి 91వ వార్డు పరిధి పాత గోపాలపట్నం, హరిజనకాలనీ, 89వ వార్డు పరిధి చంద్రనగర్, 56వ వార్డు పరిధి చాకలిగెడ్డ, 57వ వార్డు పరిధి శ్యామ్‌నగర్ కాలనీ, 92వ వార్డు పరిధి వెంకటాపురంలో రైల్వే, జివిఎంసి అధికారులతో కలిసి పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గణబాబు పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రోడ్డు, డ్రెయినేజీ వ్యవస్థ, పైపులైన్ పనులు నిర్మాణం చేపట్టాలని, చంద్రనగర్ అండర్ పాత్ మార్గంలో నీటి నిల్వల నిర్మూలనకు తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వెంకటాపురం నుంచి కొత్తపాలెం రోడ్డు నిర్మాణం, మరమ్మతులు, 56వ వార్డు చాకలిగెడ్డలో వ్యర్థాల నిర్మూలనకు చర్యలు తీసుకోవాలని కోరారు. 57వ వార్డు పరిధి శ్యామ్‌నగర్ కాలనీ ప్రాంతంలో రోడ్డు, కాలువల నిర్మాణం కోసం తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో టిడిపి వార్డు కార్పొరేటర్లు దాడి వెంకట రమేష్, శరగడం రాజశేఖర్, కూటమి నాయకులు బొడ్డేటి విజయ్, నందవరపు సోములు, బంగారు తులసీరామ్, కంపర ఆనంద్, పెంటకోట అజయ్, నరవ అనూష, ప్రదీప్‌లత, పద్మ, పెప్సీ రమణ తదితరులు పాల్గొన్నారు.

వైసిపి సేవలో అధికారులు : బివి.రామ్

ప్రజాశక్తి -గాజువాక : రాష్ట్రంలో ప్రభుత్వం మారి రెండు నెలలు గడిచినా అధికారులు మాత్రం వైసిపి సేవలో ప్రసన్నమవుతున్నారని తెలుగుశక్తి అధ్యక్షుడు బివి.రామ్ ఆరోపించారు. గాజువాకలో మంగళవారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గతంలో పల్లా శ్రీనివాసరావుకు చెందిన కట్టడాన్ని కూల్చివేసిన అధికారులు, మాజీ మంత్రి గుడివాడ అమర్ విషయంలో మీనమేషాలు లెక్కిస్తున్నారని విమర్శించారు. పంతులు గారి మేడ సమీపంలో అక్రమ కట్టడానికి కేవలం నోటీసు ఇచ్చి మమ అనిపించారన్నారు. ఈ పరిస్థితుల్లో తక్షణమే మార్పు రావాలన్నారు. శ్రీనగర్ సమీపంలోని విశ్వేశ్వరాయనగర్ వద్ద రహదారిని వన్‌వేగా మార్చి వేశారని, దీనివల్ల సుమారు 5000 కుటుంబాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని, విలువైన సమయంతో పాటు వాహనాలకు ఇంధనం ఖర్చు పెరిగిందని తెలిపారు. అధికారులు తక్షణమే స్పందించి డివైడర్లను తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో డాక్టర్ పప్పూర్ నికుంజ్, జి.అచ్యుతరామయ్య, నిర్మాత, హీరో ఆర్‌వివి.సత్యనారాయణ, బొల్లినేని వెంకటేశ్వరరావు, అల్లూరి విష్ణువర్ధన్, గుమ్మిడి నరేంద్ర, ఎ.మణికుమార్ పాల్గొన్నారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు

రక్తదాన శిబిరం పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి- గోపాలపట్నం : జనసేన పార్టీ అధ్యక్షులు, ఆంధ్ర రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ జన్మదినం సందర్భంగా సెప్టెంబర్ 2వ తేదీన వెదుళ్లనరవ గ్రామంలో నిర్వహించే రక్తదాన శిబిరం, ఉచిత వైద్య శిబిరానికి సంబంధించిన పోస్టర్‌ను పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు మంగళవారం నరవలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఆర్గనైజర్లకు, జనసేన నాయకులు, కార్యకర్తలకు, అభిమానులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 88వ వార్డు జనసేన అధ్యక్షులు వబ్బిన జనార్ధన శ్రీకాంత్, స్థానిక నాయకులు మోటూరి కనకరాజు, శ్రీను, నూకరాజు, చిన్నారావు, అశోక్, చలం, గవర శ్రీను, నరేష్, శ్రీను, ప్రవీణ్, కార్తీక్ పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ కార్మికుల పనిదినాల తగ్గింపును ఉపసంహరించుకోవాలి

ప్రజాశక్తి-ఉక్కునగరం : కాంట్రాక్టు కార్మికుల పనిదినాల తగ్గింపు నిర్ణయాన్ని ఉక్కు యాజమాన్యం ఉపసంహరించుకోవాలని, లేకుంటే ఆందోళనలు ఉధృతం చేస్తామని స్టీల్‌ప్లాంట్ కాంట్రాక్టు లేబర్ యూనియన్ (సిఐటియు) అధ్యక్షులు జి.శ్రీనివాసరావు ఉక్కు యాజమాన్యాన్ని హెచ్చరించారు. యూనియన్ ఆధ్వర్యాన సిఆర్‌ఎంపి, ఆర్‌ఎంహెచ్‌పి, ఎస్‌పి, డబ్ల్యుఆర్‌ఎం, ఎస్‌బిఎం తదితర విభాగాల హెచ్‌ఒడి ఆఫీసుల వద్ద ధర్నాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఉక్కు యాజమాన్యం ఉత్పత్తిని పెంచేందుకు చర్యలు చేపట్టకుండా, కాంట్రాక్టు కార్మికులను తొలగించే చర్యలకు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మరో వైపు బయోమెట్రిక్‌లో లోపాలను సరిచేయకుండా కార్మికుల జీతాల్లో కోత విధిస్తామంటే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఆదేశాలకు తలొగ్గి కార్మికులను ఇబ్బందులకు గురిచేయడం సరికాదన్నారు. యాజమాన్యం వైఖరిలో మార్పు రాకపోతే ఈ నెల 30న ఇడి వర్క్స్ ముట్టడి చేస్తామని హెచ్చరించారు. అన్ని విభాగాల అధిపతులకు వినతిపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కెఎం.శ్రీనివాస్, ఒవి.రావు, నమ్మి రమణ, కెపి.సుబ్రమణ్యం, సూర్యకుమార్, చట్టి నర్సింగరావు, ఎన్.కృష్ణ, పి.మసేను, కె.సత్యవతి, ఎన్.సోమునాయుడు, జి.సతీష్ తదితరులు పాల్గొన్నారు.

ధర్నా చేస్తున్న స్టీల్‌ప్లాంట్ కాంట్రాక్టు కార్మికులు

ప్రజల పక్షాన పనిచేసే పత్రిక ప్రజాశక్తి

భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు

ప్రజాశక్తి ప్రత్యేక సంచికను ఆవిష్కరిస్తున్న గంటా శ్రీనివాసరావు తదితరులు

ప్రజాశక్తి- మధురవాడ : ప్రజల పక్షాన పనిచేసే పత్రిక ప్రజాశక్తి అని మాజీ మంత్రి, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. ప్రజాశక్తి 44వ వార్షికోత్సవ ప్రత్యేక సంచికను మంగళవారం ఆయన మధురవాడలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రజాశక్తి దినపత్రిక నాలుగు దశాబ్దాలపైబడి ప్రజల పక్షాన నిలబడుతూ, కార్మికుల సమస్యలను నిత్యమూ ప్రభుత్వానికి తెలియజేయడంలో ముందుంటోందన్నారు. ప్రభుత్వంలో ఉన్న లోటుపాట్లును కూడా వెలికితీస్తుందన్నారు. ప్రజలు పక్షాన నిలబడే పత్రికలను ప్రజలు ఆదరిస్తారన్నారు. రానున్న రోజుల్లో కూడా ప్రజల పక్షాన నిలబడుతూ, మరిన్ని సమస్యలను వెలికి తీస్తూ ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో 7, 8వ వార్డుల కార్పొరేటర్లు పిళ్లా మంగమ్మ, ఎన్.అప్పారావు, నాయకులు మొల్లి లక్ష్మణరావు, పిళ్లా వెంకటరావు, వాండ్రసి అప్పలరాజు, పిళ్లా శ్రీను, జి.ఆనంద్‌బాబు, గరే గురునాధం, ప్రజాశక్తి సిబ్బంది రఘుపతి వెంకటరమణ, ఎన్‌ఎన్.నాయుడు పాల్గొన్నారు.

వైఎస్‌ఆర్ విగ్రహం కూల్చివేత దారుణం : వైసిపి

ప్రజాశక్తి-సీతమ్మధార : అక్కయ్యపాలెం హైవే వద్ద ఉన్న మాజీ ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖరరెడ్డి విగ్రహాన్ని కూటమి నాయకులు కూల్చివేయడం దారుణమని వైసిపి డిప్యూటీ మేయర్లు శ్రీధర్, కట్టమూరు సతీష్, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు అన్నారు. అక్కయ్యపాలెంలోని కూల్చిన విగ్రహం వద్ద వారు నిరసన తెలుపుతూ మాట్లాడారు. అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ప్రజలకు మంచి పనులు చేయాలి తప్ప కక్ష సాధింపునకు దిగడం తగదన్నారు. విగ్రహాన్ని కూల్చివేసిన కూటమి నాయకులను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా ప్రయత్నించాలని హితవుపలికారు. అనంతరం నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో 14వ వార్డు కార్పొరేటర్ కటారి అనీల్‌కుమార్, బర్కత్ అలీ, రాజు, బొడ్డేటి కిరణ్, సంతోష్, గోవింద్, గోపి తదితరులు పాల్గొన్నారు. దీనిపై జివిఎంసి జోన్ 3 పట్టణ ప్రణాళిక అధికారి ప్రమీలను వివరణ కోరగా గ్రీన్ బెల్టులో అనధికారికంగా విగ్రహాన్ని ఏర్పాటు చేశారని ఫిర్యాదులు రావడంతో తొలగించినట్లు ఆమె చెప్పారు.

పురపాలక శాఖ మంత్రికి వినతులు

ప్రజాశక్తి -యంత్రాంగం :

విశాఖ వచ్చిన పురపాలక శాఖ మంత్రి పి.నారాయణకు మంగళవారం పలువురు సమస్యలపై వినతిపత్రాలు అందించారు.

మధురవాడ : జివిఎంసి 7వ వార్డు కార్పొరేటర్ పిళ్లా మంగమ్మ, టిడిపి రాష్ట్ర వాణిజ్య విభాగ నిర్వాహక కార్యదర్శి పిళ్లా వెంకటరావు స్థానిక ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు కార్యాలయంలో మంత్రి నారాయణను కలిశారు. వార్డు సమస్యలపై వినతిపత్రం అందించారు. వార్డు పరిధిలో తాగు నీరు, వీధి దీపాల సమస్య తీవ్రంగా ఉందని వివరించారు. చంద్రంపాలెం ఉన్నత పాఠశాల వద్ద జాతీయ రహదారిపై ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ నిర్మించాలని వినతిలో కోరారు.

అన్న క్యాంటీన్లు ఏర్పాటుచేయాలి

ఆనందపురం : ఆనందపురం మండలం పరిసర ప్రాంతాల్లో పూల మార్కెట్‌పై జీవనం సాగిస్తున్న కార్మికులు ఎక్కువగా ఉండడం వల్ల వారికి ఆహార భద్రత నిమిత్తం అన్న క్యాంటీన్లు ఆనందపురం జంక్షన్‌లో ఏర్పాటుచేయాలని మంత్రి నారాయణకు, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావుకు తర్లువాడ సర్పంచ్ బిఆర్‌బి నాయుడు వినతి పత్రం అందించారు. జీవనోపాధి కోసం వెళ్తున్న కార్మికుల ఆకలి తీర్చేందుకు వేములవలస జంక్షన్లో ఏర్పాటుచేయాలని కోరారు. కార్యక్రమంలో కోరాడ రాజబాబు, తాత్రాజు అప్పారావు, మద్ది శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రైల్వే కార్మికుల సంక్షేమ సంఘం వార్షికోత్సవం

ప్రజాశక్తి-మాధవధార : మాధవధార రైల్వే కార్మికుల సంక్షేమ సంఘం 41వ వార్షికోత్సవాన్ని మాధవధార భరద్వాజ క్షేత్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా వాల్తేర్ డివిజనల్ కో-ఆర్డినేటర్ పప్పల రామ్మోహనరావు హాజరై మాట్లాడారు. రైల్వే అభివృద్ధికి కార్మికులు వెన్నుదన్ను అన్నారు. మాధవధార ప్రాంతంలో రైల్వే కార్మికులంతా ఒకచోట చేరుకొని కార్మిక సంక్షేమ సంఘం ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయమని అన్నారు. గత 41 ఏళ్ల నుంచి కార్మికులకు మాధవధార రైల్వే కార్మికుల సంక్షేమ సంఘం ఎంతో అండగా ఉందని తెలిపారు. ఈ సందర్భంగా సంఘం ఏర్పాటులో కీలకపాత్ర పోషించిన సంఘం గౌరవాధ్యక్షులు పప్పల రామచంద్రరావును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో 50వ వార్డు కార్పొరేటర్ వావిలపల్లి ప్రసాద్, వైసిపి నాయకులు పేడాడ రమణకుమారి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వెయిట్ లిఫ్టింగ్ అధ్యక్షులు కంచరాన సూర్యనారాయణ, దవలప్పడు, అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పప్పల రామచంద్రరావును సన్మానిస్తున్న రామ్మోహనరావు

ధర్నా చేస్తున్న ట్రాన్స్‌కో హమాలీలు

ఎపి ట్రాన్స్‌కో హమాలీల ధర్నా

ప్రజాశక్తి-వేపగుంట : జివిఎంసి 93వ వార్డు పరిధి ఆర్‌ఆర్ వెంకటాపురం సమీపంలోని ఎపి ట్రాన్స్‌కో సింహాచలం స్టోరేజ్‌లో పనిచేస్తున్న ఎగుమతి, దిగుమతి హమాలీలు మంగళవారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఎలక్ట్రికల్ సిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆరోగ్యదాస్ మాట్లాడుతూ, ఎగుమతి దిగుమతి కార్మికులకు వేతనాలు చాలక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. సమస్యలపై ఐక్యంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు వెంకట్రావు, కనకరాజు, రాజు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఆర్‌డబ్ల్యుఎస్ కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు వి.వి.శ్రీనివాసరావు

ప్రజాశక్తి-అనకాపల్లి

గ్రామీణ నీటిపారుదల శాఖ (ఆర్‌డబ్ల్యుఎస్)లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులైన పంపు ఆపరేటర్లు, వాల్‌ఆపరేటర్లు, వాచ్‌మెన్‌లు, ఎలక్ట్రీషన్లకు కనీస వేతనాలు అమలు చేయాలని, ఈఎస్ఐ, పిఎఫ్ వంటి సౌకర్యాలు కల్పించాలని ఆర్‌డబ్ల్యుఎస్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా గౌరవ అధ్యక్షులు వివి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. అనకాపల్లి సిఐటియు కార్యాలయంలో మంగళవారం యూనియన్ జిల్లా విస్తృత సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని కసింకోటలో ఉన్న సంపతపురం ప్రాజెక్టులోని ఆర్‌డబ్ల్యుఎస్ కార్మికులకు ఐదు నెలలుగా జీతాలు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, అధికారులకు, కాంట్రాక్టర్లకు ఎన్నిసార్లు విన్నవించినా కనీసం పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా యంత్రాంగం వెంటనే కలుగజేసుకొని సంపతపురం ప్రాజెక్టులోని కాంట్రాక్ట్ కార్మికులకు జీతాలు అందించేటట్లు చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లాలో వందలాది మంది ఆర్డబ్ల్యూఎస్ స్కీంలో ఏళ్ల తరబడి పనిచేస్తున్నా కనీస వేతనాలు లేక, ఈఎస్ఐ, పిఎఫ్ వంటి సౌకర్యాలు అమలు చేయకుండా నిబంధనలకు విరుద్ధంగా కాంట్రాక్టర్లు వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. వీరిపై ప్రభుత్వం గాని జిల్లా యంత్రాంగం కానీ చర్యలు తీసుకోకపోవడం అన్యాయమన్నారు. ఇప్పటికైనా టెండర్ కండిషన్లకు అనుగుణంగా కనీస వేతనాలు అమలు, ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. లేకుంటే భవిష్యత్తులో ఆర్డబ్ల్యూఎస్ కార్మికులందరినీ ఐక్యం చేసి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని చెప్పారు. ఈ సమావేశంలో యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎం త్రినాధరావు, ఎర్రయ్య, అప్పారావు, ఆనంద్, మనికంఠ, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న యూనియన్ గౌరవాధ్యక్షులు వి.వి.శ్రీనివాసరావు

ఆర్థిక సాయం అందిస్తున్న ఎస్‌పి దీపిక

మృతి చెందిన ఎఎస్ఐ కుటుంబానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి- అనకాపల్లి

సబ్బవరం పోలీస్ స్టేషన్ పనిచేస్తూ అనారోగ్య కారణాలతో మృతిచెందిన ఎఎస్ఐ జి.రామనాయుడు కుటుంబానికి జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ దీపిక చేతుల మీదుగా మంగళవారం ఆర్థిక సహాయాన్ని అందజేశారు. రాము నాయుడు భార్య లక్ష్మికు విడో ఫండ్ రూ.50 వేలు, ఫ్లాగ్ ఫండ్ నుండి రూ.25 వేలు నగదు చెక్‌లను జిల్లా ఎస్పీ అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ దీపిక మాట్లాడుతూ ధైర్యంగా ఉండాలని, పోలీసు శాఖ తరపున అన్ని రకాలుగా సహాయ సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఓ బి.శారద, ఎఎస్సై కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ఫెన్సింగ్ వేయించిన ఎంఇఒ కాశీ విశ్వేశ్వరరావు

కెజిబివికి ఇనుప కంచె

ప్రజాశక్తి -వడ్డాది

కస్తూరిబాయి గాంధీ బాలికల విద్యాలయంలో కుక్కలు హల్‌చల్ శీర్షికన ప్రజాశక్తి ప్రచురించిన కథనానికి స్పందించిన మండల విద్యాశాఖ అధికారి బి.కాశీ విశ్వేశ్వరరావు మంగళవారం ఆ పాఠశాలను సందర్శించారు. పాఠశాలలోకి కుక్కలు వచ్చే మార్గాలని కనుక్కొని అవి రాకుండా నియంత్రణ చర్యల్లో భాగంగా స్కూల్ చివరి భాగాన ఫెన్సింగ్ పోవడంతో అక్కడ ఇనుప ఫెన్సింగ్ ఏర్పాటు చేయించారు. ఇకపై కుక్కల బెడద విద్యార్థులకు ఉండదని తెలిపారు. అనంతరం స్కూల్ సిబ్బందితో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాఠశాలకు ప్రహరీ గోడ లేదని, ఇనుప ఫెన్సింగ్‌తోనే పహారా కాస్తున్నట్లు తెలిపారు నాడు- నేడు కింద కొత్త భవన నిర్మాణాలు జరుగుతున్నాయని, అవి పూర్తయిన తరువాత ప్రహరీ కూడా ఏర్పాటు చేస్తామని తెలిపారు. స్కూల్ పరిసరాలలో పరిశుభ్రంగా ఉంచితే కుక్కలు పందులు వచ్చే అవకాశాలు ఉండవని చెప్పారు. తిను బండారాలు తిను వ్యర్థాలను దూరంగా పారవేయాలని సూచించారు. స్కూల్‌కి నైట్ వాచ్మెన్‌ని ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో కస్తూరిబాయ్ సిబ్బంది, పంచాయతీ ఈవో లోవరాజు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలపై యుటిఎఫ్ వినతి

ప్రజాశక్తి- అనకాపల్లి

ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంగళవారం యుటిఎఫ్ అనకాపల్లి మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మామిడి బాబూరావు, సిరసపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఎంఈఓ కోటేశ్వరరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2023 -24, 2024- 25 విద్యా సంవత్సరాలకు అనకాపల్లి ఎంఈఓ ఆఫీస్ ఎంఆర్సికి మంజూరైన వివిధ నిధుల వివరాలు, వాటిని ఏరకంగా ఖర్చు చేశారో తెలియపరచాలని కోరారు. 2023-24, 2024-25 విద్యా సంవత్సరాలకు గాను ఎమ్మార్సీ నుంచి తమ తమ పాఠశాలలకు విద్యార్థి కిట్స్‌ను హెచ్ఎంలకు రవాణా చార్జీలు చెల్లించాలని కోరారు. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం ఎమ్మార్సీలలో జీతాలు బిల్లులు, ఇతర ఆన్లైన్ పనులు చేయటానికి ఉపాధ్యాయులను వినియోగించరాదని పేర్కొన్నారు. 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి అనకాపల్లి విద్యార్థి కిట్స్ డిస్ట్రిబ్యూషన్ ఆయా ఆయా కిట్స్‌ను పంపిణీ చేయడానికి నెల 15 రోజులపాటు తమరు వినియోగించుకున్న సిఆర్‌పిఎల్‌కు పార్ట్ టైం ఇన్స్ట్రక్టర్లకు పంపిణీ చార్జీలు సమానంగా చెల్లించాలని డిమాండ్ చేశారు. త్వరలో వర్క్ అడ్జస్ట్మెంట్ జరుగుతున్నందున, ఎంఈఓ 1 రిటైర్ అవుతున్నందున అనకాపల్లి మండల పరిధిలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల ఎస్ఆర్‌లో అప్డేట్ చేయాలని కోరారు. దీనికి స్పందించిన ఎంఈఓ కోటేశ్వరరావు మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు సతీష్, మాకిరెడ్డి రాజనాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా భరత్ కుమార్ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి- అనకాపల్లి

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అనకాపల్లి నియోజకవర్గ సమన్వయకర్త మలసాల భరత్ కుమార్ జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. స్థానిక రింగ్ రోడ్‌లో వైసిపి క్యాంపు కార్యాలయంలో వైసిపి పట్టణ అధ్యక్షులు మందపాటి జానకిరామరాజు అధ్యక్షతన మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు మధ్య భరత్‌కుమార్ కేక్ కట్ చేశారు. భరత్‌ను భారీ గజమాలతో సత్కరించి పలువురు దుస్సాలువాలు, దండలు, బొకేలతో సత్కరించారు. వేల్పుల వీధిలో పేదలకు బట్టలు పంపిణీ చేశారు. పేదలకు అన్నదాన కార్యక్రమం చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీ డాక్టర్ బివి సత్యవతి, ఏపీఐడబ్ల్యుసి మాజీ చైర్మన్ దంతులూరి దిలీప్ కుమార్, కార్పొరేటర్లు పీలా లక్ష్మీ సౌజన్య రాంబాబు, జాజుల ప్రసన్న లక్ష్మి రమేష్, ఎంపీపీ గొర్లి సూరిబాబు, మండల పార్టీ అధ్యక్షులు పెద్ది శెట్టి గోవింద, ఎన్టీఆర్ ఆసుపత్రి మాజీ డైరెక్టర్ డాక్టర్ రామ్మూర్తి, నూకాంబిక ఆలయ మాజీ చైర్మన్ కొణతాల మురళీకృష్ణ, ఇతర నాయకులు పాల్గొన్నారు.

సుబ్రహ్మణ్యంస్వామి ఆలయంలో పూజలు

మలసాల భరత్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా మంగళవారం అనకాపల్లి పట్టణంలోని దిబ్బవీధి శ్రీనాగేంద్ర స్వామి సమేత శ్రీ కళ్యాణ సుబ్రహ్మణ్య స్వామి ఆలయాన్ని సందర్శించి స్వామివారికి పూజలు సమర్పించారు. ఆలయం తరపున దొడ్డి వెంకట సత్యనారాయణ (బాబు) భరత్ కుమార్‌ను శాలువాతో సత్కరించి జ్ఞాపిక అందజేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బొడ్డేడ రోషన్ కుమార్, ఆలయ సలహాదారు ఎల్లపు సత్యనారాయణ, ఇతర నాయకులు పాల్గొన్నారు.

కేక్ కట్ చేస్తున్న భరత్‌కుమార్, ఎంపిపి కలగ లక్ష్మి తదితరులు

రోగులకు పాలు, రొట్టెలు పంపిణీ

కశింకోట : కశింకోట, ఎస్.పేటలో వైసిపి నియోజకవర్గం సమన్వయకర్త మలసాల భరత్ కుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కశింకోట పిహెచ్‌సిలో రోగులకు పాలు, రొట్టెలు పంపిణీ చేశారు. ముందుగా మలసాల భరత్ కుమార్ కేక్ కట్ చేశారు. తన స్వగ్రామంలో అభిమానులు మధ్య పుట్టినరోజు వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో విశాఖ డెయిరీ డైరెక్టర్ మలసాల రమణరావు, మాజీ ఎంపీపీ మలసాల ధనమ్మ, ఎంపీపీ కలగా లక్ష్మీగున్నయ్య నాయుడు, జెడ్‌పిటిసి దంతులూరి శ్రీధర్‌రాజు, వైస్ ఎంపీపీ పెంటకోట జ్యోతి శ్రీను, నమ్మి మీనా గణేష్, సర్పంచ్‌లు నిమ్మదల సోమేశ్వరరావు, హనుమంతు వెంకట్, కోన అరుణ నాగేశ్వరరావు, వెన్నెల చిన దేముళ్ళు, శిరపరపు శివ, మాజీ సర్పంచ్ చిన్ని నారాయణ రావు, చిన్ని రాజీవ్ పాల్గొన్నారు.

డిజిటల్ విద్యపై ప్రత్యేక శిక్షణ

ప్రజాశక్తి-అనకాపల్లి : అనకాపల్లి కన్యకా పరమేశ్వరి గుడి దగ్గరలో గల వైఎంవిఎ హాల్‌లో మంగళవారం వికలాంగుల విద్యలో ట్యాబ్‌ల వినియోగంపై సహిత విద్య రిసోర్స్ పర్సన్స్ (ప్రత్యేక ఉపాధ్యాయులు)కు ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా సహిత విద్య సమన్వయకర్త శకుంతల అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర సమగ్ర శిక్ష అధికారులు డాక్టర్ వై నరసింహం, డాక్టర్ ఎన్ అమ్మి నాయుడు మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు డిజిటల్ విద్యను అందించడంలో ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని తెలిపారు. వికలాంగుల్లో అభ్యాసన ఫలితాలను రాబట్టేందుకు సమగ్ర శిక్ష ద్వారా ట్యాబ్‌లను పంపిణీ చేసిందన్నారు. ఇందులో ప్రత్యేక సాఫ్ట్ వేర్‌తో పాటు 33 రకాల యాప్‌లను అప్లోడ్ చేయడం వల్ల వికలాంగులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని చెప్పారు. డిజిటల్ విద్యపై రాష్ట్ర రిసోర్స్ పర్సన్స్‌గా బి.మహాలక్ష్మి నాయుడు, పి.సునీల్ కుమార్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి ఎంఇఒలు చిట్టిబాబు, కోటేశ్వరరావు, జిల్లాలోని 24 మండలాల్లోని భవిత కేంద్రాల్లో పని చేస్తున్న ప్రత్యేక ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

42 పశువులకు గర్భకోశ చికిత్సలు

ప్రజాశక్తి- కశింకోట : మండలంలోని ఏనుగు తుని గ్రామంలో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ సౌజన్యంతో రాష్ట్రీయ గోకుల మిషన్ నిధులతో ఉచిత గర్భ కోశ చికిత్స శిబిరం మంగళవారం జరిగింది. 42 పశువులకు గర్భ కోశ చికిత్సలు, 25 పెయ్యలకు నట్టల నివారణ మందు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ బెహరా ప్రసాద్‌రావు పిండ మార్పిడి పద్ధతి గురించి వివరించారు. కార్యక్రమంలో పశు గణాభివృద్ధి సంస్థ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డాక్టర్ బి రామ్మోహన్ రావు, అనకాపల్లి సహాయ సంచాలకులు డాక్టర్ బి సౌజన్య, డాక్టర్ సౌజన్య, డాక్టర్ ఆల్ఫోన్ జార్జ్ సిబ్బంది పాల్గొన్నారు.

యోగా పోటీల్లో 'శ్రీకృష్ణ' అభ్యాసకుల ప్రతిభ

బహుమతులు అందుకుంటున్న శ్రీకృష్ణ అభ్యాసకులు

ప్రజాశక్తి-అనకాపల్లి

అనకాపల్లి జిల్లాస్థాయి యోగా పోటీలలో మండలంలోని తుమ్మపాల గ్రామంలో ఉన్న శ్రీకృష్ణ యోగా సెంటర్ విద్యార్థినీ విద్యార్థులు ప్రతిభ కనబర్చి మొదటి బహుమతులను కైవసం చేసుకున్నారు. 45-50 సంవత్సరాల విభాగంలో బుదిరెడ్డి నరసింహారావు మొదటి బహుమతి, మహిళా విభాగంలో బుదిరెడ్డి నాగమణి మొదటి బహుమతి, నాలుగో బహుమతి, 10 నుంచి 14 సంవత్సరాల విభాగంలో బి.జయశ్రీ, వి హాసిని, బాలుర విభాగంలో మోనిష్ బహుమతులు సాధించారు. వీరిని తుమ్మపాల గ్రామ మాజీ సర్పంచ్ కర్రి వెంకట సన్యాసినాయుడు (బాబి), కర్రి జోగినాయుడు, మార్టూరు అజయ్, పన్నీరు చంటి, కర్రి ఫణి రాజ్యలక్ష్మి, గ్రామ పెద్దలు తదితరులు అభినందించారు.

యోగా క్రీడాకారులకు ఎమ్మెల్యే రాజు అభినందనలు

చోడవరం : పరవాడ మండలం వెన్నెలపాలెంలో ఈనెల 26న జరిగిన జిల్లా స్థాయిలో యోగా పోటీల్లో ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన చోడవరం పతంజలి యోగా శిక్షణ కేంద్రం విద్యార్థులను స్థానిక ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు మంగళవారం అభినందించారు. పుల్లేటి సతీష్ వద్ద యోగా విద్యను అభ్యసిస్తున్న గూనూరు పద్మజ, కొట్నాపు హరి కిరణ్, పొట్నూరు పవన్ కుమార్, గొంతిన లయ వర్ధన్, వేపాడ పూర్ణచంద్రరావు, పుల్లేటి క్రాంతి సాగర్, చింతాడ హర్షవర్ధన్ ఏడుగురు జిల్లా స్థాయి యోగా పోటీల్లో వివిధ విభాగాలలో గెలుపొంది రాష్ట్రస్థాయి యోగా పోటీలకు ఎంపికయ్యారు. ప్రతిభ కనబర్చిన యోగ క్రీడాకారులను గూనూరు పెదబాబు, బొంతు దేముడు బాబు, యోగ కేంద్ర సభ్యులు పసుమర్తి అశోక్, డాక్టర్ బంగారు కృష్ణ, బోగవెల్లి గణేష్, ఉషోదయ విద్యాసంస్థల చైర్మన్ జెర్రిపోతుల రమణాజీ, అడ్వకేట్ శ్రీనివాస్, రెడ్డి అప్పారావు, రాయి సూర్యనారాయణ తదితరులు అభినందించారు.

ప్రతిభ కనబర్చిన విద్యార్థులను అభినందిస్తున్న ఎమ్మెల్యే రాజు

ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

నేత్ర దానంపై అవగాహన ర్యాలీ

ప్రజాశక్తి - పరవాడ : జాతీయ నేత్రదాన పక్షోత్సవాలు ఆగస్ట్ 25 నుండి సెప్టెంబర్ 8వ తేదీ వరకు తేదీ వరకు జరుగు సందర్భంగా పరవాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర మెడికల్ ఆఫీసర్ డాక్టర్ హారిక ఆధ్వర్యంలో నేత్రదానంపై అవగాహన ర్యాలీ మంగళవారం నిర్వహించారు. పిహెచ్‌సి నుండి బయలు దేరిన ర్యాలీ పరవాడ గ్రామంలో తిరిగి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అప్తాలమిక్ ఆఫీసర్ ఆర్. వెంకట రావు మాట్లాడుతూ కంటి చూపును పూర్తిగా పోగొట్టుకున్న వారికి, నేత్రదానం చేసే వారి కళ్ళనుండి కార్నియా మార్పిడి ద్వారా తిరిగి కంటి చూపును రప్పించవచ్చని చెప్పారు. కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఎంఎన్ఎస్.సాయిరామ్, పిహెచ్ఎన్ జానకి రామన్, హెచ్‌విపివి రత్నం, ఏఎన్ఎంలు, ఎమ్ఎల్‌హెచ్‌పిలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉచిత ఆహార సేవ ప్రారంభం

ప్రజాశక్తి-అనకాపల్లి : నిరుపేదలు, ఆపదలో ఉన్నవారి ఆకలి తీర్చేందుకు ఉచిత ఆహార సేవను ప్రారంభించినట్టు సామాజికవేత్త దొడ్డి వెంకట సత్యనారాయణ (బాబు) తెలిపారు. స్థానిక దిబ్బవీధి నాగేంద్ర స్వామి సమేత శ్రీకళ్యాణ సుబ్రహ్మణ్య స్వామి ఆలయం వద్ద మంగళవారం ఉచిత ఆహార సేవ కార్యక్రమానికి బాబు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో భోజనాలు, మంచి నీరు నిల్వ ఉంచేందుకు ఒక ఫ్రీజర్‌ను ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. పండగలు, పుట్టినరోజులు వంటి కార్యక్రమాలు చేసుకునేవారు మిగిలిన పదార్థాలను వ్యర్థంగా పారేయకుండా ఈ ఫ్రీజర్‌లో ఉంచితే పలువురి ఆకలి తీర్చిన వారు అవుతారని పేర్కొన్నారు. బాబు చేసిన ఈ కార్యక్రమంతో తామంతా బాసటగా నిలుస్తామని ప్రముఖ ఆధ్యాత్మికవేత్త యల్లపు సత్యనారాయణ తెలిపారు. కార్యక్రమంలో 40 మంది పేదలకు భోజనం ప్యాకెట్లు అందజేశారు. కార్యక్రమంలో బొడ్డేడ రోషన్ కుమార్, రాపేటి శ్రీనివాసరావు, పీలా గిరి, మద్దాల క్రాంతి కుమార్, కొణతాల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

పేదల ఇళ్లను కూలగొట్టడం సరికాదు

ప్రజాశక్తి-చోడవరం, చోడవరం రూరల్ : చోడవరంలోని ప్రభుత్వ, పంచాయతీ స్థలాలను, రోడ్లు, డ్రైనేజీలు, పాత చెరువును దర్జాగా కబ్జా చేసిన బడాబాబులపై ఎటువంటి చర్యలు తీసుకోలేని అధికారులు, పేద నివాసాలను కూలగొట్టడం సరికాదని సిపిఐ నాయకులు రెడ్డిపల్లి అప్పలరాజు అన్నారు. మంగళవారం ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ చోడవరం పంచాయతీలో సుమారు 280పైగా పంచాయతీ స్థలాలు కబ్జాకు గురయ్యాయని తెలిపారు. అధికార, ప్రతిపక్ష నేతలు అండదండలతో సర్వే నెంబరు 82 ప్రధాన రహదారిలోగల పాత చెరువు ఎండోమెంట్, ఆర్టీసి, పంచాయతీ స్థలాలు కబ్జాకు గురయ్యాయని పేర్కొన్నారు. వాటిపై చర్యలు తీసుకోవడం చేతగాక తరచూ పేదలు, బడుగు బలహీనవర్గాలపై తమ దాష్టీకం చూపడం తగదన్నారు. డ్రైనేజీల పేరుతో ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా నిరుపేద ఇళ్ల ధ్వంసం చేయడంపై ఉన్నతాధికారులు తక్షణమే తగిన చర్యలు తీసుకోవాలని, బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని అప్పలరాజు డిమాండ్ చేశారు.

ఎస్‌సి వర్గీకరణను ఐక్యంగా అడ్డుకుంటాం

ప్రజాశక్తి-దేవరాపల్లి : ఎస్సీ వర్గీకరణ విధానాన్ని ఐక్యమత్యంతో అడ్డుకుంటామని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట కమిటీ మండల నాయకులు అన్నారు. మండల కేంద్రంలో మండల కమిటీ కీలక నాయకుల సమావేశం మంగళవారం జరిగింది. ఈ సమావేశంలో మండల నాయకులు కాటపల్లి అప్పారావు మాట్లాడుతూ ఇటీవల ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ధర్మాసనం ఇచ్చిన తీర్పును పున:పరిశీలన చేయాలని కోరారు. దీనిపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పునరాలోచన చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు. లేదంటే దశలవారీగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో మండల నాయకులు పతివాడ నాగభూషణం, పరవాడ అప్పారావు, మచ్చ వీర్రాజు, సబ్బవరపు మాలిబాబు, టి . శ్రీరామ్, కార్లి సాయి సుందరరావు, కంచిమాల అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

మరుగుదొడ్ల ఫొటోల బాధ్యతను పూర్తిగా తొలగించాలి

విద్యాశాఖ అసిస్టెంట్ డైరెక్టర్‌కు యుటిఎఫ్ వినతి

ప్రజాశక్తి-అనకాపల్లి

మరుగుదొడ్ల ఫొటోల బాధ్యతను ఉపాధ్యాయుల నుంచి పూర్తిగా తొలగించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) జిల్లా నాయకులు అనకాపల్లి జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ జి రమాదేవికి మంగళవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి గొంది చినబ్బాయ్ మాట్లాడుతూ ఉపాధ్యాయులకు బోధనేతర పనులు రద్దు చేసి బోధనకు మాత్రమే పరిమితం చేయాలని, ప్రత్యేకించి మరుగుదొడ్ల ఫొటోల బాధ్యత నుండి తొలగించాలని కోరారు. గత ప్రభుత్వంపై చేసిన పోరాటాల ఫలితంగా ప్రస్తుత ప్రభుత్వం మరుగుదొడ్ల ఫొటోలు బాధ్యతల నుండి ఉపాధ్యాయులను తొలగిస్తూ ఉత్తరులను ఇచ్చిందని, అయితే ఈ ఫొటోలను ఎస్ఎంసి చైర్మన్, సభ్యులు గ్రామ సచివాలయ అసిస్టెంట్ల చేత చేయించాలని చెప్పడం సరికాదని పేర్కొన్నారు. ప్రతిరోజు మధ్యాహ్నం 3 నుండి 3.30 గంటల మధ్య పది అంశాలతో కూడిన గూగుల్ ఫామ్ పూర్తి చేసి ప్రధానోపాధ్యాయులు అప్లోడ్ చేయాలని, ఎస్ఎంసి సభ్యులు సచివాలయ అసిస్టెంట్ ఫోటోలు తీయకపోతే ప్రధానోపాధ్యాయులే బాధ్యత వహించాలని చెప్పడం దారుణమన్నారు. మరుగుదొడ్ల ఫొటోల బాధ్యత తగ్గిందని భావిస్తున్న తరుణంలో మరింత భారాన్ని మోపుతూ ఉత్తర్వులు ఇవ్వడాన్ని యుటిఎఫ్ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ఈ నేపథ్యంలో మరుగుదొడ్ల ఫోటోలను సంబంధించి ఏ రకమైన పనులు ఉపాధ్యాయులకు అప్పజెప్పరాదని, తక్షణం మరుగుదొడ్ల ఫొటోల పనిని రద్దు చేయాలని కోరారు. వర్క్ అడ్జస్ట్‌మెంట్ సమస్యల గూర్చి ప్రస్తావించి, వినతి పత్రం అందించారు. దీనికి అసిస్టెంట్ డైరెక్టర్ జి రమాదేవి స్పందిస్తూ తక్షణమే ఈ విషయాన్ని పై అధికారుల దృష్టికి తీసుకువెళ్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు వి.శ్రీలక్ష్మి, సీనియర్ నాయకులు జికెఆర్ స్వామి, అలివేలు, ఎం వి అప్పారావు, ఎన్. సతీష్, ఎం. రాజునాయుడు, దేముడు నాయుడు, బాబురావు, రవి, తేజ్ వర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

వినతిపత్రం ఇస్తున్న యుటిఎఫ్ నాయకులు

పలుచోట్ల కృష్ణాష్టమి వేడుకలు

ప్రజాశక్తి - యంత్రాంగం

ఆరిలోవ : జివిఎంసి 12వ వార్డు పరిధి తోటగరువులో నూతనంగా నిర్మించిన శ్రీకృష్ణ ఆలయంలో జరిపిన కృష్ణాష్టమి వేడుకల్లో మంగళవారం ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు, టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ఒమ్మి సన్యాసిరావు పాల్గొన్నారు. వీరికి ఆలయ వేదపండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మద్దిల రాజశేఖర్, గాడి సత్యం, ఒమ్మి పోలారావు, ఏడువాక సన్యాసిరావు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఆనందపురం : ఆనందపురం మండలం రామవరం గ్రామంలో నిర్వహించిన బాలగోకులం పోటీలో శ్రీ వెంకట్ విద్యాపీఠ్ పాఠశాల విద్యార్థులు బహుమతులు గెలుచుకున్నారు. విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు రంగలి వెంకటేశ్వరరావు అభినందించారు.

సీతమ్మధార : జివిఎంసి 39వ వార్డు పరిధి శ్రీ స్వామి వివేకానంద స్వచ్ఛంద సేవా సంస్థలో నిర్వహించిన శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో పేదలకు తెలుగుదేశం పార్టీ దక్షిణ నియోజకవర్గ ఇన్‌ఛార్జి సీతంరాజు సుధాకర్ చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు అప్పారావు, కార్పొరేటర్ ఉరుకూటి నారాయణరావు, నాయకులు బత్తిన నవీన్‌కుమార్, దానేష్, మైలిపిల్లి శ్రీను, నీలి అరుణ, సంస్థ సభ్యులు పైడి రాజు, ఉమాదేవి, రాణి పాల్గొన్నారు.

అనకాపల్లి : మండలంలోని తుమ్మపాల శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో కృష్ణాష్టమి సందర్భంగా మంగళవారం తెల్లవారుజాము నుంచి ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు, స్వామివారికి ప్రత్యేక అలంకరణ నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు సాయికిరణ్, మధు గణేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు నడిపల్లి గణేశ్వరరావు, కర్రి బాబి, బోసు బాబు, పల్లెల గణేష్, అజయ్, నరసింగరావు, గొంతిన శ్రీను, బుదిరెడ్డి సూరిబాబు, పన్నీరు కొండలరావు, గొంతిన వెంకటరావు, పన్నీరు రమణ, వియ్యపు చంటి, ఆర్టీసీ సత్యనారాయణ, సిరిసాల నాగు, నడిపల్లి రాము, కసుబుడ్డి చిన్న, మార్టూరు దామోదర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

జీవీఎంసీ విలీన గ్రామం 84వ వార్డు శ్రీచింతామణి గణపతి దత్తక్షేత్రంలో కృష్ణాష్టమి సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. గోపి, గోపికల వేషధారణ పోటీలు పిల్లలు ఎంతగానో అలరించారు. ఉట్టి కొట్టే కార్యక్రమం ఎంతగానో ఆకట్టుకుంది. కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ట్రస్ట్ ట్రస్టీస్ ఎం ఆంజనేయరాజు, సిపి రామారావు, కార్పొరేటర్ మదం శెట్టి చిన్నతల్లి నీలబాబు, ఎ. రవికుమార్, ఇతర ట్రస్టీలు పాల్గొన్నారు.

శ్రీవివేకానంద స్కూల్లో..

కశింకోట : స్థానిక శ్రీవివేకానంద ఇంగ్లీషు మీడియం స్కూల్లో సోమవారం రాత్రి శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. చిన్నారులు శ్రీకృష్ణుడు, గోపికలుగా వేషాలు ధరించి, వివిధ సాంస్కృతిక ప్రదర్శనలు ఇచ్చారు. అనంతరం ఉట్టికొట్టారు. పిల్లలకు ఆటలపోటీలు నిర్వహించి పాఠశాల కరస్పాండెంట్ మళ్ళ జగదీష్ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మళ్ళ శైలజ, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కృష్ణులు, గోపికల వేషధారణతో చిన్నారులు

పశువులకు సకాలంలో టీకాలు వేయాలి

ప్రజాశక్తి-కె.కోటపాడు : వర్షాకాలంలో పశువులకు గాలికుంటు వ్యాధి వచ్చే అవకాశాలు ఉన్నాయని, వాటి నివారణకు టీకాలు సకాలంలో వేయాలని పశు వైద్యశాల సహాయ సంచాలకులు ఈ.దినేష్ కుమార్ పశువైద్య గ్రామ సహాయకులను ఆదేశించారు. మంగళవారం మండలంలోని చౌడువాడ, గుల్లేపల్లి, ఎ.కోడూరు, వారాడ, వి సంతపాలెం రైతు సేవా కేంద్రాలను ఆయన తనిఖీ చేశారు. ఇప్పటివరకు ఎన్ని పశువులకు టీకాలు వేశారో పరిశీలించారు. సెప్టెంబర్ 18వ తేదీలోపు పశు బీమా, గాలికుంటు నివారణ టీకాలు, బ్రూసెల్లోసిస్ టీకాలు పూర్తి చేయాలని ఆదేశించారు. దేవరపల్లి, కె కోటపాడు మండలాల్లో మొత్తం 38 వేల పశువులు ఉన్నాయని, ఇప్పటివరకు సుమారు 5000 పశువులకు టీకాలు పూర్తి చేసామని దినేష్ కుమార్ తెలిపారు.

సిబ్బందితో మాట్లాడుతున్న దినేష్‌కుమార్

మాట్లాడుతున్న సబ్బవరం ఎంపిడిఒ రమేష్‌నాయుడు

పాఠశాలల అభివృద్ధికి కృషి చేయాలి

ప్రజాశక్తి-దేవరాపల్లి

ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి చేయాలని మండల విద్యాశాఖ అధికారులు బి.పడాల్‌దాస్, వి.ఉషారాణి కోరారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, వెల్ఫేర్, ఎడ్యుకేషన్ అసిస్టెంట్లు, నూతనంగా ఎన్నికైన పాఠశాలల యాజమాన్య కమిటీ చైర్మన్లు, సభ్యులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఇఒలు మాట్లాడుతూ ఉపాధ్యాయులు, పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులు కలిసి మంచి అవగాహనతో పాఠశాలలను అభివృద్ధి దిశలో నడిపించాలని కోరారు.

సబ్బవరం : మండలంలోని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, పాఠశాల మేనేజ్‌మెంట్ కమిటీ చైర్మన్లు, ఎడ్యుకేషన్ వెల్ఫేర్ అసిస్టెంట్లు, డిఎంఎఫ్ఆర్‌పిలకు బిఎంఎఫ్ఎల్‌పై స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ రమేష్‌నాయుడు మాట్లాడుతూ ప్రతి పాఠశాలలో టాయిలెట్‌కు రన్నింగ్ వాటర్ ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. మధ్యాహ్నం భోజనం పథకానికి సంబంధించి అన్ని విషయాలను చర్చించి ఈ పథకాన్ని పక్కాగా అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓలు ఎస్ లక్ష్మణరావు, బిఎస్ఎన్ మూర్తి పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాన్ని తొలగించాలని వినతి

ప్రజాశక్తి-సబ్బవరం

మండలంలోని అసకపల్లి రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 164లో ప్రభుత్వ భూమిలో అక్రమంగా నిర్మించిన షెడ్‌ను వెంటనే తొలగించాలని ఆ గ్రామానికి చెందిన చింతల త్రినాథ్ స్థానిక ఇంచార్జ్ తహశీల్దారుకు మంగళవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా త్రినాథ్ మాట్లాడుతూ అసకపల్లి సర్వే నెంబర్ 164లో సుమారు 60 సెంట్లు ప్రభుత్వ భూమిలో తాము పూర్వకాలం నుండి పశువులు పాకలు, గడ్డివాములు నిర్మించుకొని కల్లాలుగా ఉపయోగిస్తున్నామని చెప్పారు. ఇందులో 20 సెంట్లలో తమ కల్లం ఉందని, దానిలో తాము పశువులకు షెడ్ నిర్మించినట్లు తెలిపారు. అయితే ఆ షెడ్‌ను ప్రభుత్వ భూమిలో ఉందని సర్పంచ్, వారి అనుచరులు ఫిర్యాదు చేసి దానిని తొలగించారని పేర్కొన్నారు. ప్రస్తుతం తన షెడ్ తొలగించిన స్థలంలోనే సర్పంచ్, వారి అనుచరులు అక్రమంగా షెడ్ నిర్మించారని తెలిపారు. ఈ విషయంపై తాను గత నెల 22న జిల్లా కలెక్టర్‌కు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఫిర్యాదు చేసిన ఇంతవరకు మండల తహశీల్దారుగాని, రెవెన్యూ సిబ్బంది గాని చర్యలు తీసుకోలేదని వాపోయారు. తక్షణమే అక్రమంగా నిర్మించిన షెడ్‌ను తొలగించాలని ఆయన కోరారు.

నిరంతర క్రీడాసాధన చేయాలి

ప్రజాశక్తి -నక్కపల్లి : ఈనెల 29న జాతీయ క్రీడా దినోత్సవం పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు స్పోర్ట్స్ అథారిటీ అధికారి ఎల్‌విరమణ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో క్రీడా పోటీలు, క్రీడాకారులతో ర్యాలీ నిర్వహించనున్నట్లు బలిరెడ్డి సత్యవతి, హాకీ క్లబ్ కోచ్ గాజుల రాంబాబు తెలిపారు. మంగళవారం స్థానిక మైదానంలో హాకీ క్లబ్ క్రీడాకారులతో ఫిట్ ఇండియా కార్యక్రమం నిర్వహించారు. క్రీడాకారులతో ప్రతిజ్ఞ చేయించారు. క్రీడాకారులు నిత్యం సాధన చేయాలని సూచించారు. శారీరక దృఢత్వం కలిగి ఉండాలని, పోషకాహారం తీసుకోవాలని సూచించారు .హాకీ క్రీడపై క్రీడాకారులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. జాతీయ క్రీడా దినోత్సవం విజయవంతం చేయాలని కోరారు

ఎపిటిఎఫ్ నేతలకు ఘన నివాళి

ప్రజాశక్తి -నక్కపల్లి : నక్కపల్లిలో ఎపిటిఎఫ్ వ్యవస్థాపకులు సింగరాజు రామకృష్ణయ్య ,ఉత్తరాంధ్ర యూనియన్ ఉద్యమనేత గుల్లిపల్లి సింహాద్రప్పుడు వర్ధంతిని మంగళవారంఉపాధ్యాయ సంఘ నాయకులు, ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు .ముందుగా రామకృష్ణయ్య ,సింహాద్రప్పుడు చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు .వారి సేవలను స్మరించుకున్నారు. అనంతరం ఎపిటిఎఫ్ అనకాపల్లి జిల్లా శాఖ అధ్యక్షులు కెఎల్ఎన్ ధర్మారావు ఆధ్వర్యంలో స్థానిక 50 పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు యూనియన్ నాయకులు,ఉపాధ్యాయులతో కలిసి పండ్లు, రొట్టె , బిస్కెట్లు అందజేశారు.యూనియన్ అనకాపల్లి శాఖ జిల్లా ఉపాధ్యక్షులు వై.శ్రీనివాసరావు, రాష్ట్రకౌన్సిలర్ డి కొండలరావు, నక్కపల్లి మండల అధ్యక్ష, కార్యదర్శులు వై కృష్ణ, సిహెచ్ అప్పలరాజు, రాయవరం మండల అధ్యక్షులు జి.సునీల్, ఫాల్గుణరావు, గోవిందరావు, సింహాచలం, జగదీష్, అప్పారావు పాల్గొన్నారు

మౌలిక వసతులపై దృష్టి పెట్టండి

ప్రజాశక్తి-కోటవురట్ల : పాఠశాలల్లో ఉపాధ్యాయులు, యాజమాన్య కమిటీ సభ్యులు మౌలిక వసతుల కల్పనపై దృష్టి సారించాలని ఎంఇఒ రామారావు కోరారు. మంగళవారం మండల పరిషత్ సమావేశ మందిరంలో ప్రధానోపాధ్యాయులు, ఇటీవల ఎన్నికైన విద్యా కమిటీ చైర్మన్‌లతో సమావేశం ఏర్పాటు చేశారు, ఈ సందర్భంగా పాఠశాలల అభివృద్ధికి కమిటీ సభ్యులు తమ వంతు కృషి చేయాలని సూచించారు. ఉపాధ్యాయులు విధుల నిర్వహణ పట్ల నిర్లక్ష్యం వహించకుండా నాణ్యమైన విద్యతోపాటు పోషక విలువలతో కూడిన ఆహారం విద్యార్థులకు అందించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు, విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండాతాగునీరు మరుగుదొడ్లు నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు

సామాజిక పెన్షన్ బకాయిలు చెల్లించండి

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : గత నెలలో సామాజిక పెన్షన్ తీసుకోలేని వారికి సెప్టెంబరు నెల పెన్షన్‌తో కలిపి బకాయిల చెల్లింపునకు చర్యలు తీసుకోవాలని విదసం ప్రతినిధులు మంగళవారం కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో విదసం కన్వీనర్ డాక్టర్ బూసి వెంకటరావు, ఈతలపాక సుజాత, జాజీ ఓంకార్, కస్తూరి వెంకటరావు, రవి సంతోష్, ములంపాక అఖిల్ పాల్గొన్నారు.

బెటాలియన్ సిబ్బందితో దర్బార్

ప్రజాశక్తి -మధురవాడ : 16వ బెటాలియన్ కమాండంట్‌గా బాధ్యతలు స్వీకరించిన కెవి.మురళీకృష్ణ బెటాలియన్‌లో ఉన్న సిబ్బందితో మంగళవారం దర్బార్ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, సిబ్బంది సమస్యలను తెలుసుకొని, పరిశీలించి పరిష్కరిస్తానని చెప్పారు. కార్యక్రమంలో సిహెచ్‌విఎస్.పద్మనాభరాజు, అదనపు కమాండెంట్, అసిస్టెంట్ కమాండెంట్లు పి.దేవానందరావు, పి.సత్యం, వి.నారాయణ పాల్గొన్నారు.

ముడసర్లోవ పార్కులో షూటింగ్‌కు సన్నాహాలు

ప్రజాశక్తి - ఆరిలోవ : సూపర్‌స్టార్ రజనీకాంత్ సినిమా షూటింగ్ నేపధ్యంలో ముడసర్లోవ పార్కులో సన్నాహాలు చేస్తున్నారు. దీనిలో భాగంగా మంగళవారం ముడసర్లోవ పార్కులో శిలువలతో కూడిన క్రిస్టియన్ సమాధులు తయారు చేస్తున్నారు. సుమారు 50 మంది కార్మికులు సమాధుల తయారీలో నిమగ్నమయ్యారు. ఈ నెల 29 నుంచి ఇక్కడ కొన్ని సన్నివేశాలను చిత్రీకరించనున్నట్లు సమాచారం.

భూఅక్రమాలపై పోరాటం ఉధృతం

ప్రజాశక్తి - మాడుగుల: మండలంలో యథేచ్ఛగా సాగుతోన్న భూఅక్రమాలు, దందాలపై పోరాటాలను ఉధృతం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు డి వెంకన్న, ఆర్ శంకరరావు పిలుపు నిచ్చారు. మంగళవారం శంకరం పంచాయతీలో సిపిఎం మండల కార్యదర్శి ఇరట నరసింహమూర్తి అధ్యక్షతన మండల పార్టీ విస్తృతస్థాయి సమావేశం మాట్లాడుతూ, ,పంచాయతీలోని అసైన్డ్ భూములు అన్యాక్రాంతమై పోతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. పట్టణ ప్రాంతానికి చెందిన కొందరు అసైన్డ్ యాక్ట్‌ను ఉల్లంఘించి అసైన్డ్ భూములు అడ్డగోలుగా కొనుగోలు చేస్తున్నారని, ఇది పూర్తిగా చట్టవ్యతిరేకమైన చర్య అన్నారు. దీనిపై నూతన ప్రభుత్వం దృష్టి సారించి, అన్యాక్రాంతమైన అసైన్డ్ భూములను తిరిగి పేదలకు అప్పగించాలని, డిమాండ్ చేసారు. ఒమ్మలి పంచాయతీ ఉరిలోవ కొండచుట్టూ 450 మందికి పట్టాలు ఇచ్చారని, అడ్డుకొండ, కొప్పు కొండమ్మ కొండ, నాగళ్ళ కొండ. భూములలో అనేక మంది రైతులు సాగుచేస్తున్నా ఆయా భూములకు పదేళ్ళ గడుస్తున్నా అసైన్డ్ చేయలేదన్నారు.దీనిపై స్థానిక మండల తహశీల్దార్ సంబంధితశాఖ ప్రిన్సిపల్ సెక్రటరికి లేఖరాసినా అతీగతీ లేదన్నారు. మండలం పొడుగునా అన్ని గ్రామాల్లోనూ ఇదే పరిస్థితి నెలకొందని, భూ అక్రమాలు, సమస్యల పరిష్కారానికి సంఘటిత పోరాటాలు నిర్వహిద్దామని పిలుపునిచ్చారు కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు కె భవాని కె. దేవదాసు, మర్రి కృష్ణ, విజయశాంతి, మత్స్యరాజు, జానీ, అధిక సంఖ్యలో మహిళలు, గిరిజనులు పాల్గొన్నారు

సమావేశంలో మాట్లాడుతున్న శంకరరావు

ఉచిత టీకాలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి - మాడుగుల/ చీడికాడ : పాడి పశువులు, జీవాలకు గాలికుంటు వ్యాధి, బ్రూసెల్లోసిస్ వ్యాధి రాకుండా ప్రభుత్వపరంగా ఉచితంగా అందిస్తున్న వ్యాక్సినేషన్‌ను పాడిరైతులు, పెంపకందారులు సద్వినియోగం చేసుకోవాలని మాడుగుల పశు సంవర్ధకశాఖ సహాయ సంచాలకులు డాక్టర్ చిట్టినాయుడు తెలిపారు. జాతీయ పశు వ్యాధి నియంత్రణ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 20వ తేదీ నుంచి వచ్చేనెల 18వ తేదీ వరకు గాలికుంటు వ్యాధి, బ్రూసెల్లోసిస్ వ్యాధుల నివారణకు ఉచిత వ్యాక్సిన్ అందిస్తోందన్నారు. చీడికాడ మండలం దండి సురవరం పంచాయతీ కట్టువాని అగ్రహారం, ఎల్.బి. పట్నం గ్రామాల్లో వ్యాక్సినేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం గ్రామంలోని రైతు సేవా ఖండివరం పశువైద్యాధికారి డాక్టర్ గణేష్, పశు సంవర్ధక సహాయకులు శేషు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

సొంత నిధులతో గడ్డి నివారణకు చర్యలు

ప్రజాశక్తి- నాతవరం : ఏపుగా పెరిగిన గడ్డి, పిచ్చిమొక్కలతో అధ్వానంగాఉన్న బొద్దువల్లి గురుకుల పాఠశాల ఆవరణను బాగుచేసేందుకు ఇటీవల కొత్తగా పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్‌గా ఎన్నికైన చమ్మచింత గ్రామానికి చెందిన చిక్కాల సత్తిబాబు చొరవచూపారు. బొద్దువల్లి గురుకుల పాఠశాల చైర్మన్‌గా పాఠశాలలోని సమస్యలను పరిష్కరించే చర్యల్లో భాగంగా తన వంతు బాధ్యతగా సొంత నిధులతో గురుకులం ఆవరణలోని గడ్డినివారణకు గడ్డి నివారణ మందులు పిచికారి చేయించారు. ఈ సందర్భంగా సత్తిబాబు మాట్లాడుతూ ప్రస్తుతం కురుస్తున్న వర్షాలతో గురుకుల పాఠశాల చుట్టూ గడ్డి పేరుకుపోయిందని, దీంతో విద్యార్థులు ఆడుకునేందుకు ఇబ్బంది కలగడంతోపాటు విషసర్పాలు, పురుగులు వచ్చే అవకాశం ఉన్నందున సొంత నిధులతో గడ్డి నివారణ మందులు పిచికారి చేయించానన్నారు. హెచ్ఎం వివి రాజేంద్రప్రసాద్,ఏ.టి.పి మంజు, సీనియర్ టీచర్ బి సురేష్ ,పిఇటి వినోద్, వైస్ చైర్మన్ రోహిణి పాల్గొన్నారు

మరిడిమాంబకే మస్కా!

అమ్మవారి బంగారు ఆభరణాలు గోల్‌మాల్....నకిలీవి ఏర్పాటు చేసిన కేటుగాళ్లు

ప్రజాశక్తి -నర్సీపట్నం టౌన్ : స్థానిక ప్రజల ఆరాధ్య దైవం మరిడిమాంబ అమ్మవారికే మస్కా కొట్టారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అమ్మవారికి చెందిన విలువైన బంగారు నగల స్థానంలో కొన్నింటినీ మార్చుచేసి గిల్ట్ నగలు పెట్టేశారన్న సమాచారం స్థానికంగా కలకలం రేపుతోంది. అమ్మవారికి ఉన్న బంగారు నగల స్థానంలో అచ్చం వాటిలానే కనిపించేలా కొన్ని గిల్ట్ నగలున్నట్లు అధికారులు గుర్తించినట్లు తెలిసింది.

ఈ ఏడాది ఏప్రిల్ నెలలో అమ్మవారి పండుగ సమయంలో వైసిపి నేతలకు, అయ్యన్నపాత్రుడు వర్గీయులకు జాతర నిర్వహణ విషయంలో వివాదం రేగిన విషయం తెలిసిందే. అప్పట్లో ఏప్రిల్ 19న అమ్మవారి నగలన్నింటినీ దేవాదాయశాఖ అధికారులకు చింతకాయల సన్యాసిపాత్రుడు అప్పగించారు. నగలు అప్పగించే సమయంలో వాటిన నాణ్యతను నిర్ధారించే పరీక్షలు కూడా చేసి, నాణ్యమైనవేనని అధికారికంగా ధ్రువీకరించుకున్న తర్వాతే అధికారులకు అప్పగించారు.అప్పటి నుంచి అమ్మవారికి చెందిన సుమారు 495 గ్రాముల బరువైన బంగారు ఆభరణాలన్నీ దేవాదాయశాఖ అధికారుల ఆధీనంలోనే ఇప్పటివరకు ఉన్నాయి. అమ్మవారి జాతర సమయంలో నగలు అలంకరించి జాతర ముగిసిన తరవాత దేవాదాయశాఖ అధికారులు వాటిని తిరిగి తీసుకువెళ్లారు. అప్పట్లో ఆలయాన్ని దేవాదాయశాఖ పరిధిలోకి తేవడంతో మరిడిమాంబకు చెందిన ఆభరణాలన్నింటినీ దేవాదాయశాఖ అధికారులు స్వాధీనం చేసుకున్నారు.

అయితే ప్రభుత్వం మారిన తర్వాత చోటుచేసుకున్న పరిణామాల్లో ఇప్పుడు మరిడిమాంబ ఆలయం ఎండోమెంట్ పరిధిలో లేదని తేల్చి, అమ్మవారి నగలను ఆలయ ట్రస్టీ అయ్యన్నపాత్రుడుకు అప్పగించేందుకు ఇటీవల తీసుకొచ్చినట్లు సమాచారం. ఆ సమయంలో ఆలయ కమిటీ ప్రతినిధులు కొన్ని నగల నాణ్యతపై అనుమానాలు వ్యక్తం చేశారు. దీంతో మునుపటిలాగానే బంగారు ఆభరణాల నాణ్యత నిర్ధారణలో అనుభవమున్న స్థానిక వ్యక్తిని రప్పించి తనిఖీ చేయించారు. ఈసందర్భంగా 300 గ్రాముల బరువు కలిగిన హారం నకిలీదిగా గుర్తించడంతో నగలు తీసుకోవడానికి అయ్యన్నపాత్రుడు నిరాకరించారు. దీంతో దేవాదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్, ఇన్‌స్పెక్టర్ తదితరులు ఇపుడు తలలు పట్టుకుంటున్నారు. జాతర సమయంలో అమ్మవారికి అమర్చిన నగలను, జాతర అనంతరం అధికారులకు అర్చకులు అప్పగించారు. ఇలా పలుమార్లు నగలు చేతులు మారడం, చివరకు నాణ్యత పరిశీలించేసరికి గిల్ట్ నగలు కొన్ని ఉన్నట్లు తేలడంతో ఎక్కడ తేడా జరిగిందనే విషయాన్ని తేల్చడానికి అధికారులు మల్లగుల్లాలు పడుతున్నారు. అమ్మవారి నగల్లో ఒకటి నకిలీదనే విషయం గుర్తించినట్లు అధికారులు కూడా స్పష్టం చేసిన నేపథ్యంలో మరిడిమాంబకు మస్కా కొట్టిన వారెవరో నిగ్గు తేల్చాల్సి ఉంది. ఇదే సమయంలో బాధ్యులపై చర్యలు తీసుకోవాలని నియోజకవర్గ ప్రజలు కోరుతున్నారు.

జీతాలు చెల్లించకుంటే విధుల బహిష్కరణ

ప్రజాశక్తి-వేపగుంట : విశాఖ జిల్లాలో అగనంపూడి, పెందుర్తి, గోపాలపట్నం, భీమిలి సిహెచ్‌సి ప్రభుత్వ ఆసుపత్రుల్లో పనిచేస్తున్న శానిటేషన్, సెక్యూరిటీ గార్డులు, చెదలు పురుగు నివారణ కార్మికులకు మూడు నెలలుగా జీతాలు లేవని, వెంటనే మంజూరు చేయాలని, కనీస వేతనం అమలు చేయాలని లేకుంటే విధులు బహిష్కరిస్తామని ఆంధ్రప్రదేశ్ మెడికల్ కాంట్రాక్ట్, ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) జిల్లా కార్యదర్శి పడాల గోవిందా హెచ్చరించారు. ఈ మేరకు పెందుర్తి ఆసుపత్రిలో డిసిహెచ్ అధికారి శంకర్ ప్రసాద్‌కు మంగళవారం వినతిపత్రం అందించారు.

ఈ సందర్భంగా గోవిందా మాట్లాడుతూ, చాలీచాలని జీతాలతో జీవనం చాలా కష్టంగా ఉందన్నారు. ఇటువంటి తరుణంలో మూడు నెలలుగా జీతాలు మంజూరు చేయకపోతే ఎలా బతకాలని ప్రశ్నించారు. కనీస వేతనం రూ.16 వేలు ఇవ్వాలని డిమాండ్‌చేశారు. దీనిపై సెప్టెంబర్ 1వ తేదీ నుంచి నల్ల బ్యాడ్జి ధరించి నిరసనలు, 15 నుంచి విధులు బహిష్కరణ చేస్తామని చెప్పారు. అనంతరం పెందుర్తి ఆసుపత్రి సూపరింటెండెంట్ అవంతికకు సమ్మె నోటీసును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి నాయకులు మధు, ఆసుపత్రి కార్మికులు భవాని, నమ్మి లక్ష్మి, కుమార్,అప్పారావు, గురమ్మ, పి లక్ష్మి, రాజేష్, ఎన్.లక్ష్మి, వరలక్ష్మి, కమలమ్మ, నాయుడు, బి.లక్ష్మికుమారి, అగనంపూడి, పెందుర్తి, గోపలపట్నం, భీమిలి ఆసుపత్రి కార్మికులు పాల్గొన్నారు.

ఉక్కు పరిరక్షణ పోరాటాన్ని ఉధృతం చేస్తాం

ప్రజాశక్తి - ఉక్కునగరం: వైజాగ్ స్టీల్‌ప్లాంట్ పరిరక్షణకు పోరాటాన్ని మరింత ఉధృతం చేయనున్నట్లు విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ చైర్మన్ డి.ఆదినారాయణ స్పష్టం చేశారు. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కూర్మన్నపాలెం కూడలిలో జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు మంగళవారానికి 1293వ రోజుకు చేరుకున్నాయి. దీక్షల్లో ఎఐటియుసి కార్యకర్తలు కూర్చున్నారు. వారినుద్దేశించి ఆయన మాట్లాడుతూ ఉక్కు కర్మాగారం పరిరక్షణ కోసం రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలను సమీకరించి ఉద్యమాలను చేపట్టి కేంద్ర ప్రభుత్వానికి కనువిప్పు కలిగిస్తామని తెలిపారు. ప్లాంట్‌ను సెయిల్‌లో విలీనం చేయాలని డిమాండ్ చేశారు. ఉక్కు కర్మాగారం ప్రజల సంపదని, కొల్లగొట్టే ప్రయత్నాలను కేంద్రం మానుకోవాలని అన్నారు. దీక్షల్లో నాయకులు మసేన్‌రావు, కె.రాజబాబు, జి.జయ, తాండ్ర కనకరాజు, ఎ.శివరామకృష్ణ, తుమ్మల శ్రీనివాస్, జి.ఆనంద్, కర్రి బాబూరావు పాల్గొన్నారు.

పెండింగ్ మెస్ ఛార్జీలు విడుదల చేయాలి

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : హాస్టళ్ల పెండింగ్ మెస్, కాస్మోటిక్ ఛార్జీలను తక్షణమే విడుదల చేయాలని ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.జాన్సన్ బాబు డిమాండ్ చేశారు. ఎఐఎస్ఎఫ్, ఎన్ఆర్ఎ కాలేజీ విద్యార్థుల ఆధ్వర్యంలో జిల్లాలోని ప్రభుత్వ ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారిటీ హాస్టల్ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని, ప్రైవేట్ పీజీ విద్యార్థులకు శాపంగా మారిన జిఒ 77ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద నిరసన చేపట్టారు. సంఘం ప్రధాన కార్యదర్శి శివారెడ్డి, జిల్లా కార్యదర్శి ఉల్లం నాగరాజు, అధ్యక్షుడు ఎన్.శ్రీను పాల్గొన్నారు.

వెండి ఆభరణం వితరణ

ప్రజాశక్తి- నక్కపల్లి : నక్కపల్లి వీవర్స్ కాలనీలో విఘ్నేశ్వర ఆలయానికి హైదరాబాద్‌కు చెందిన గొట్టుముక్కల శిరీష్‌కుమార్ వర్మ ,సురేఖ దంపతులు 500 గ్రాముల వెండితో తయారు చేయించిన గణపతికి తొండం రూపంలో ఉన్న ఆభరణాన్ని సమర్పించారు. వెండి ఆభరణాన్ని ఆలయ అర్చకులు అప్పలాచార్యులు, ఆలయ కమిటీ సభ్యులకు దాతలు అందజేసారు. ఈ సందర్భంగా ఆభరణానికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామికి అలంకరించారు దాతలను కమిటీ సభ్యులు అభినందించారు.

పరిహారం కోసం ఆందోళన

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : శ్రావణ్ షిప్పింగ్ కంపెనీలో కళాసీగా పనిచేస్తున్న కింతాడ కృష్ణ లారీ గుద్దడంతో చనిపోయాడని, బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, బాధిత కుటుంబానికి తగిన నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం కెజిహెచ్ ఎదురుగా ఉన్న ఆయుష్మాన్ ఆస్పత్రి ఎదుట మృతుని కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. విశాఖ జిల్లా ముఠా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) అధ్యక్షులు ఎం.సుబ్బారావు వారికి మద్దతు తెలిపారు. కుటుంబ సభ్యుల అభ్యర్థన మేరకు రూ.50 లక్షలు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. తుదకు రూ.9 లక్షలు ఇస్తామని లారీ యజమాని అంగీకరించారు. అనంతరం మృతదేహాన్ని కెజిహెచ్ మార్చురీకి తరలించారు.

ఆప్కాస్ రద్దుచేసి ... మున్సిపల్ కార్మికులకు

పాత పద్ధతిలో జీతాలు చెల్లించాలి

◆ మున్సిపల్ శాఖ మంత్రి నారాయణకు వినతి

మంత్రి నారాయణకు వినతిపత్రం ఇస్తున్న కార్మికసంఘం నేతలు

ప్రజాశక్తి-విశాఖ కలెక్టరేట్: ఆప్కాస్ రద్దుచేసి పాత పద్ధతిలో మున్సిపల్ కార్మికులకు జీతాలు చెల్లించాలని జివిఎంసి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) గౌరవ అధ్యక్షులు పి. వెంకటరెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా పర్యటనలో భాగంగా జివిఎంసి ప్రధాన కార్యాలయానికి వచ్చిన రాష్ట్ర మున్సిపల్, అర్బన్ పరిపాలన శాఖ మంత్రి పి. నారాయణకు యూనియన్ తరపున వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, గత టిడిపి ప్రభుత్వం ఉన్నప్పుడు ఇచ్చిన జిఒ 96 అమలు చేయాలని, ఆప్కాస్ రద్దు చేయడం ద్వారా మున్సిపాలిటీ లపై జిఎస్‌టి భారం 19 శాతం తగ్గుతుందన్నారు. దోపిడీ లేని, ఎటువంటి సర్వీసు ఛార్జీలు లేని పాత విధానం ద్వారా ఎస్ఎల్ఎఫ్ ద్వారా కార్మికులకు వేతనాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా వెంకటరెడ్డి మాట్లాడుతూ, వైసిపి ప్రభుత్వం ఉండగా 2023 డిసెంబర్ 26 నుండి జనవరి 11 వరకు సమ్మె చేసిన సందర్భంలో టిడిపి ఎంపీలు, ఎమ్మెల్యేలు సమ్మెకు మద్దతు ఇచ్చి, తాము అధికారంలోకి వస్తే జిఒ 96 అమలు చేస్తామని హామీ ఇచ్చారన్నారు. దాని ప్రకారం మున్సిపల్ కార్మికులకు రూ.20 వేలు వేతనం, 26.39 శాతం డిఎ కలిపి మొత్తం రూ.25,278 జీతం చెల్లించాలని, కానీ ప్రస్తుతం మున్సిపల్ వర్కర్లు రూ.21 వేలు వేతనాలు పొందుతున్నారన్నారు. నీటి సరఫరా విభాగంలో టర్న్ కార్మికులు,ఎలక్ట్రికల్ హెల్పర్స్, స్కిల్డ్ వర్కర్లకు సెమీస్కిల్డ్ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. గతంలో జరిగిన మినిట్స్ ఒప్పందం ప్రకారం కౌన్సిల్లో పెట్టి ఆమోదించి కార్మికులకు సెమీ స్కిల్ వేతనాలు చెల్లించాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు. దీంతోపాటు క్లాప్ డ్రైవర్లు,ఈ- ఆటో డ్రైవర్లను ఆప్కాస్‌లో చేర్చి కనీస వేతనం రూ.18,500 చెల్లించాలని, వెటర్నరీ కార్మికులు, ఆఫీసు హౌస్ కీపింగ్ (స్వీపర్స్) కార్మికులు, పార్కులలో పనిచేస్తున్న స్వీపర్లకు జిఒ 36 ప్రకారం రూ.21 వేలు వేతనం చెల్లించాలని మంత్రిని కోరారు. మంత్రి నారాయణ జోక్యం చేసుకొని అక్కడే ఉన్న జివిఎంసి కమిషనర్‌కు తగు చర్యలకు ఆదేశించారని వెంకటరెడ్డి తెలిపారు.కార్యక్రమంలో జివిఎంసి వాటర్ ఫిల్టరేషన్ ప్లాంట్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ప్రధాన కార్యదర్శి బి.ఆనంద్ కుమార్, కె.వెంకటరావు, వెటర్నరీ నాయకులు ఎస్. శ్రావణ్,ఇ-ఆటో నాయకులు రమణ,శ్రీను పాల్గొన్నారు.

కలుషిత ఆహార ఘటనపై సమీక్ష

కైలాసపట్నం ఘటనపై సమీక్షిస్తున్న అధికారులు

ప్రజాశక్తి-కోటవురట్ల: కైలాసపట్నం గ్రామంలో అనాథాశ్రమం కలుషిత ఆహారంతో విద్యార్థులు మృత్యువాత, తదనంతర పరిణామాలపై మంగళవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో జిల్లాస్థాయి అధికారులతో కమిటీ సమావేశం నిర్వహించారు. పలు అంశాలపై అధికారులు చర్చించారు ప్రధానంగా అనాథాశ్రమంలో విద్యార్థులను వేర్వేరు పాఠశాలలో జాయిన్ చేయడం పట్ల కమిటీ సభ్యులు మండల విద్యాశాఖ అధికారుల నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు, అంతేకాకుండా, రెవెన్యూ స్థలంలో పంచాయతీ నుంచి ఎటువంటి అనుమతులు తీసుకోకుండా ఆశ్రమాన్ని నిర్మించడం, తదితర అంశాలపై చర్చించారు. ఆశ్రమ నిర్వాహకుడికి వచ్చే నిధుల పట్ల సభ్యులు ఆరాతీశారు, మరణించిన విద్యార్థులతో పాటు అనారోగ్యానికి గురైన విద్యార్థుల గురించి కమిటీ సభ్యులు వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల చదువు, భవిష్యత్తుకు చేపడుతున్న చర్యలపై ఆరా తీశారు, కార్యక్రమంలో డిఇఒ వెంకటలక్ష్మమ్మ, ఐసిడిఎస్ పిడి అనంతలక్ష్మి, ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని నాగ శిరీష, ఎంఇఒ జోష్, తాహసిల్దార్ జానకమ్మ,

గిరిజన గెజిటెడ్ హెచ్‌ఎంల సంఘం జిల్లా అధ్యక్షునిగా రమణమూర్తి

రమణమూర్తి

ప్రజాశక్తి- చీడికాడ : గిరిజన సంక్షేమ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు సంఘం జిల్లా అధ్యక్షునిగా చీడికాడ మండలం కోణాం గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం రమణమూర్తి ఎంపికయ్యారు. అల్లూరి జిల్లా పాడేరులో జరిగిన ఎన్నికల్లో అనకాపల్లి జిల్లా శాఖ అధ్యక్షులుగా కోనాం గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం యువి రమణమూర్తిని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు పలువురు అభినందనలు తెలిపారు.

తాండవ రోడ్డును తక్షణం బాగు చేయండి

అధ్వాన రహదారిలో రాకపోకలకు అవస్థలు :సిపిఎం

ప్రజాశక్తి - నాతవరం : అధ్వానంగా ఉన్న నాతవరం నుండి తాండవ వెళ్లే రోడ్డుకు తక్షణమే మరమ్మతులు చేపట్టడంతోపాటు పూర్తిస్థాయిలో పునర్నిర్మించాలని సిపిఎం జిల్లాకమిటీ సభ్యులు అడిగర్ల రాజు డిమాండ్ చేశారు. మంగళవారం నీరు నిండిన గోతులతో నిండి ఉన్న ఏడు కిలోమీటర్ల అధ్వానరోడ్డును పరిశీలించారు. మూడేళ్లకుపైగా రోడ్డు శిథిలమైనా అధికార్లు పట్టించుకోకపోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. చెరువులను తలపించేలా రోడ్డంతా గోతులతో నిండి ఉందని, ఇటీవల కురుస్తున్న వర్షాలకు గోతులన్నీ నీటితో నిండి రాకపోకలకు వాహనదారులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు.. గొలుగొండ, కొయ్యూరు, నాతవరం మండలాలకు ప్రధాన రహదారి అయిన తాండవ రోడ్డు మార్గంలో ప్రయాణిస్తున్న అనేక గ్రామాలు ప్రజలు , వాహనదారులు పడుతున్న ఇబ్బందులపై ఇప్పటికైనా దృష్టి సారించి తక్షణమే మరమ్మతులు చేపట్టాలని కోరారు.ప్రస్తుతం సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న నేపథ్యంల్లో అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్ కూడా రావటానికి వీలులేనంత అధ్వానంగా ఉన్న రోడ్డుపై నేతలు, ప్రభుత్వ అధికారులు దృష్టి సారించాలని రాజు కోరారు.

గోతులమయమైన రోడ్డును చూపుతున్న సిపిఎం నేత రాజు

కలుషిత ఆహార బాధిత చిన్నారులంతా సేఫ్!

చికిత్స అనంతరం కెజిహెచ్ నుంచి అందరూ డిశ్చార్జి

కెజిహెచ్ పీడియాట్రిక్స్ విభాగ అధిపతి డాక్టర్ బిఎస్ చక్రవర్తి

ప్రజాశక్తి-విశాఖ కలెక్టరేట్: కోటవురట్ల మండలం కైలాసపట్నంలో ఈ నెల 19న కలుషిత ఆహారంతో అస్వస్థతకు గురై, కెజిహెచ్‌లో చేరిన 42 మంది చిన్నారులు చికిత్స అనంతరం కోలుకుని అందరూ ఆరోగ్యవరంగా కుదుట పడ్డారనికెజిహెచ్ పీడియాట్రిక్స్ విభాగ అధిపతి డాక్టర్ బిఎస్ చక్రవర్తి తెలిపారు. ఆఖరి విద్యార్థిని మంగళవారం డిశ్చార్జ్ చేశామన్నారు. కెజిహెచ్‌లో చేరిన పిల్లలలో ఎక్కువమంది క్రిటికల్‌గా ఉండటంతో గట్టి పర్యవేక్షణ, ఇంటర్వెన్షన్ల అవసరమయ్యాయన్నారు. ఇందులో ఐవి ఫ్లూయిడ్స్, ఐనోట్రోప్స్, యాంటీ బయోటిక్స్ ఇతర సహాయ చర్యలు ఉన్నాయన్నారు. చాలామంది పిల్లలలో రెనల్ రక్త ప్రవాహం తగ్గిపోవడం వల్ల తీవ్రమైన మూత్రపిండాల సమస్యలు ఏర్పడ్డాయన్నారు. అలాగే హైపో కాలిమియా సమస్య తలెత్తిందన్నారు. రక్తపోటులో మార్పులు వాటి నిర్వహణను మరింత సంక్లిష్టం చేశాయన్నారు. జూడాల సమ్మె, సిబ్బంది కొరత ఉన్నప్పటికీ తమ విభాగం రెసిడెన్లకు చేసిన పిలుపు మేరకు పిజి వైద్యులు అమోఘంగా స్పందించారని, రౌండ్ ది క్లాక్ పర్యవేక్షణతో సేవలు అందించారన్నారు. కెజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ శివానంద కూడా తమతో నిరంతర సేవలు అందించారని, అందరి మద్దతుతో చిన్నారులందరూ స్వస్థత చేకూరేలా చేసి, చివరి రోగినిడిశ్చార్జి చేయగలిగామని సంతృప్తి వ్యక్తపరిచారు.

మూలపర్ర 386/1 సర్వే నెంబర్‌లో నివాసితులందరినీ

నిర్వాసితులుగా గుర్తించాలి

ప్రత్యేక అధికారికి వినతి పత్రం అందజేస్తున్న నాయకులు, గ్రామస్తులు

ప్రజాశక్తి-నక్కపల్లి : వైజాగ్ ,చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్‌కు చేపడుతున్న భూసేకరణలో భాగంగా మండలంలో అమలాపురం పంచాయతీ మూలపర్ర గ్రామంలో సర్వే నెంబర్ 386/1లోని వారందరినీ సర్వే చేసి నిర్వాసితులుగా గుర్తించి ప్యాకేజీ ఇవ్వాలని పలువురు నాయకులు, గ్రామస్తులు డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో భూసేకరణ ప్రత్యేక అధికారి రమామణికి వినతిపత్రం అందజేశారు.

మూలపర్ర గ్రామంలో జిరాయితీ భూములలో నివాసమున్న వారికి సర్వే చేసి ఇళ్లకు నష్టపరిహారం చెల్లించారని, ప్యాకేజీ చెల్లించేందుకు అర్హులుగా గుర్తించారన్నారు. . అయితే సర్వే నెంబర్ 386/1 లో పూర్వం నుండి 50 కుటుంబాలు స్థిర నివాసం ఏర్పాటు చేసుకున్నారని, వారి ఇళ్ల కు ఇంటి పన్ను, కరెంట్ మీటర్లు అన్నీ ఉన్నాయన్నారు. రెవిన్యూ రికార్డులలో రాస్తాగా నమోదుకావడంతో ఆ సర్వే నెంబర్‌లో నివాసం ఉంటున్న వారిని నిర్వాసితులుగా గుర్తించలేదన్నారు. ఇలా చేయడం వల్ల వారందరికీ తీవ్ర అన్యాయం జరుగుతుందని, అధికారులు స్పందించి నివాసం ఉంటున్న వారందరినీ గుర్తించి పరిహారం చెల్లించి న్యాయం చేయాలని కోరారు . ఇళ్ల కోల్పోయిన నిర్వాసితులకు 2013 భూసేకరణ చట్టం ప్రకారం రూ.25 లక్షలు ప్యాకేజీ, ఉపాధి కోల్పోయిన నిర్వాసితులకు రూ.15 లక్షలు పరిహారం చెల్లించాలన్నారు. భూములు స్వాధీనం చేసుకునే సంవత్సరాన్ని కటాఫ్ తేదీగా పరిగణనలోకి తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.కలెక్టర్ విజయ కృష్ణన్ నేతృత్వంలో నిర్వాసితులతో జాయింట్ మీటింగ్ పెట్టాలని కోరారు . దీనిపై ఎస్‌డిసి స్పందిస్తూ, సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్తానని హామీనిచ్చారు.

దీనికి ముందు తెలుగుదేశం పార్టీ మండలశాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ ,గ్రామస్తులతో తహశీల్దార్ అంబేద్కర్‌ను కలిసి సమస్యను విన్నవించారు. నిర్వాసితులకు న్యాయం చేయాలని కోరారు కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు, గ్రామ ఉపసర్పంచ్ గంటా నర్సింగరావు, డి ఎల్ పురం మాజీ ఎంపిటిసి సభ్యులు జి.వెంకటరమణ,జనసేన మండల అధ్యక్షులు వి.సుధాకర్, నాయకులు ఎస్.గోవిందరావు, నానాజీ, శ్రీను, బాబ్జీ, నూకరాజు, పెద్ద సంఖ్యలో నిర్వాసితులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
ఉద్యోగ విరమణ మరియు షష్టిపూర్తి శుభాకాంక్షలు

అతి తక్కువ ధరతో మీ ప్రకటన వేయబడును.
మీ సేవలు మరువలేనివి, మీరెక్కడున్నా మీ శ్రేయస్సును కోరుకుంటాం, అందించండి. ప్రజాశక్తి ద్వారా శుభాకాంక్షలు
మీ సహోద్యోగులు, మీ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులలో ఎవరైనా రిటైర్ అవుతున్నారా? మరియు షష్టిపూర్తి మహోత్సవ శుభాకాంక్షలు తెలపాలనుకుంటున్నారా?
అయితే అందించండి వారికి అభినందన కుసుమాలు, ఆకాంక్షించండి వారి సుఖమయ జీవితాన్ని ప్రజాశక్తి ద్వారా తెలియజేయండి.
ఉద్యోగ విరమణ షష్టిపూర్తి మహోత్సవ శుభాకాంక్షలు
మరిన్ని వివరాలకు మా స్థానిక ప్రతినిధులను సంప్రదించండి

సిటీ	: 9490099125	పూర్ణమార్కెట్	: 9490099676
మధురవాడ	: 8008596645	జగదాంబ	: 9490099434
గాజువాక	: 9849392359	జివియంసి	: 9490099483
అనకాపల్లి	: 8008736188	ద్వారకానగర్	: 9490099672
చోడవరం	: 9490099141	కంచరపాలెం	: 9490099135
నర్సీపట్నం	: 9440280411	మాదవధార	: 9490099675
పాడేరు	: 9490099142		